ఈనాడు
ఏలూరు
శనివారం అక్టోబరు 19, 2024

బదిలీ అయినా వెళ్లరా?

అధికారులపై సీడీఎంఏ ఆగ్రహం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఏలూరు నగరపాలక కార్యాలయంలో ఏళ్లుగా పని చేస్తున్న ముగ్గురు ఏఈలను ఇటీవల కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(సీడీఎంఏ) బదిలీ చేసింది. వారు బదిలీ స్థానాలకు వెళ్లకపోవడంపై సీడీఎంఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ముగ్గురు ఏఈలు కాకినాడ, విజయవాడ, గుడివాడకు వెళ్లాల్సి ఉండగా వారి స్థానాల్లో విజయవాడ నుంచి అరుణకుమార్, జంగారెడ్డిగూడెం నుంచి సంధ్యారాణిని కేటాయించింది. వారు శుక్రవారం విధుల్లో చేరారు. మరొకరు కాకినాడ నుంచి రావాల్సి ఉంది.

అతివల అక్షరాస్యతకు ఉల్లాస్

నవంబరు 5 నుంచి తరగతులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మహిళల్లో అక్షరాస్యతను పెంచేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ)ను ఉద్యమంలా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 11,216 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నారు. నవంబరు 5న శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి.



అవగాహన కార్యక్రమంలో మెప్మా సభ్యులు (పాత చిత్రం)

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో.. అక్షరాస్యతలో పశ్చిమగోదావరిని ముందంజలో నిలిపేందుకు 'ఉల్లాస్' దోహదం చేయనుంది. ఈ శిక్షణకు పొదుపు సంఘాల్లో మహిళలు, పాఠశాలల్లో పనిచేసే సహాయకులు, వంట పని వారు, ఆయాలు, అంగన్‌వాడీ కేంద్రాల సహాయకుల్లో నిరక్షరాస్యులను ఇప్పటికే గుర్తించారు. ఏలూరు జిల్లాలో 7321 మంది, పశ్చిమగోదావరిలో 3,895 మంది ఉన్నారు. వీరికి నిర్ణీత షెడ్యూలు ప్రకారం.. సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. ప్రతి 10 మందికి ఓ వాలంటీరును నియమిస్తారు. ఫంక్షనల్, డిజిటల్, ఆర్థిక అక్షరాస్యతపై అభ్యసన ఉంటుంది. డీఆర్‌డీఏ, ఐసీడీఎస్, డీపీవో, గ్రామ, వార్డు సచివాలయం, డీపీఆర్వో, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

చిల్లు సంచులకు చెల్లు..!

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ఏలూరు జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో చిల్లు సంచులకు కాలం చెల్లింది. ప్రతి రైతుకు చక్కటి సంచులు అందివ్వనున్నారు. చిరిగిన సంచుల్లో పోసిన ధాన్యం కారిపోవడం వల్ల నేలపాలై పలు రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. పైగా ఇచ్చిన సంచుల్లో సగానికి పైగా పనికిరానివే ఉండేవి. దీని వల్ల సంచులు చాలక రోడ్లెక్కిన పరిస్థితి గతంలో నెలకొంది. కొన్ని రోజుల్లో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్‌లో పాడైన సంచులతో సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించారు. ఇందులో భాగంగా గత సీజన్‌లో ఉపయోగించిన చిరుగులు, చిల్లులతో ఉన్నవాటిని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం మిల్లులకు పంపించి కుట్టించి బాగు చేయిస్తున్నారు. ధాన్యం మిల్లుల్లో ఉన్న సంచులను గ్రేడింగ్ చేయించి మంచి సంచులనే కేంద్రాలకు పంపేందుకు ఏర్పాట్లు చేశారు. దీని కోసం ధాన్యం మిల్లులు ఉన్న మండలాల్లో తహసీల్దార్ల ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులు పరిశీలన చేపట్టారు.



జంగారెడ్డిగూడెం: వీఆర్వోల పర్యవేక్షణలో ధాన్యం సంచుల గ్రేడింగ్


గత సీజన్‌లో ఉపయోగించిన 11 లక్షల సంచుల్లో ఇప్పటికే 7 లక్షలు మిల్లులకు పంపి చిల్లులు లేకుండా కుట్టిస్తున్నారు. కొనుగోళ్లు ముందుగా ప్రారంభం అయ్యే భీమడోలు, ఉంగుటూరు, పెదపాడు, పెదవేగి తదితర మండలాల్లో రైతు సేవా కేంద్రాలకు ఇప్పటికే 10 లక్షల సంచులు పంపినట్లు సివిల్‌సప్లై డీఎం శ్రీలక్ష్మి తెలిపారు.

ఖరీఫ్‌లో ధాన్యం దిగుబడి	
(అంచనా)	3.40 లక్షల టన్నులు
80 లక్షలు	అవసరమైన సంచులు
50 లక్షలు	మిల్లర్ల వద్ద ఉన్నవి

✹ ఏలూరు పరిధిలోని కొత్తపేటకు చెందిన ఓ వ్యక్తి ద్విచక్రవాహనాన్ని ఏలూరు ఆర్ఆర్‌పేటలోని ఓ దుకాణం ముందు నిలిపారు. పని చూసుకుని వచ్చి చూస్తే బండి లేదు. కొని 8 నెలలు అవుతోంది. ఇంకా వాయిదాలు కూడా తీరలేదని వాహనదారు ఆవేదన వ్యక్తం చేశారు.

✹ జంగారెడ్డిగూడెం ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన ఒకరు సెప్టెంబరు 29న పెట్రోల్ బంకు సమీపంలో బండి పెట్టి పక్కనే ఉన్న దుకాణంలోకి వెళ్లారు. తిరిగి వచ్చే సమయానికి బండి లేదు. చుట్టు పక్కల వారిని అడిగినా ప్రయోజనం లేదు. అక్టోబరు 2న పోలీసులకు ఫిర్యాదు చేశారు.

✹ జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురానికి చెందిన వ్యక్తి బ్యాంకు పనిపై జంగారెడ్డిగూడెం వచ్చారు. బ్యాంకు ఎదురుగా బండి పెట్టి బ్యాంకులోకి వెళ్లి వచ్చే సరికి లేదు. అప్పు చేసి ఏడాది క్రితమే కొనుగోలు చేశానని ఆవేదన వ్యక్తం చేశారు.



బాబోయ్.. బండి దొంగలు..!

ఈనాడు, ఏలూరు

జిల్లాలో ద్విచక్రవాహన చోరీలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. కళ్ల ముందే తిరిగేలోగా మాయం చేస్తున్నారు. అప్పులు చేసి..వాయిదాల పద్ధతుల్లో వాహనాలు కొనుగోలు చేసిన వారు లబోదిబోమంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఆచూకీ దొరుకుతుందన్న నమ్మకం లేక ఆశలొదిలేసుకుంటున్నారు.

✪ పెరుగుతున్న చోరీలు
✪ ఫిర్యాదుల నమోదులో పోలీసుల అలసత్వం


పథకం ప్రకారం చోరీలు

ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి ఇలా ప్రతి ప్రాంతంలో దొంగల ముఠాలు ఉన్నాయి. ముగ్గురు కలిసి ఓ బృందంగా ఏర్పడి ఈ దొంగతనాలకు తెగబడుతున్నారు. సినీ ఫక్కీలో నిఘా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వాహనాలు నిలిపేవారినే లక్ష్యంగా చేసుకుంటున్నారు. వాహనం నిలిపిన తర్వాత వాహనదారుడిని ఓ వ్యక్తి అనుసరిస్తారు. అతని కదలికలు గమనించి మిగిలిన ఇద్దరికి సమాచారం ఇస్తారు. దీంతో వారు వాహనాలను మాయం చేస్తారు.

విడగొట్టి.. బేరంపెట్టి

దొంగిలించిన వాహనాల్లో పరికరాలను వేరు చేసి అమ్మేస్తున్నారు. ఈ వ్యవహారం మొత్తం కొందరు మెకానిక్‌ల ద్వారా జరుగుతోంది. ఈ విధానం ద్వారా అసలు బండి దొరకటం చాలా కష్టమవుతోంది.

బైకు చోరీల వివరాలు



సంవత్సరం	నమోదు చేసిన కేసులు	స్వాధీనం చేసుకున్న వాహనాలు
2022	193	138
2023	209	128
2024 (ఇప్పటివరకూ)	297	205

అరకొర కేసులతో కాలక్షేపం

ద్విచక్రవాహనదారుల చోరీల విషయంలో పోలీసుల స్పందన ఆశాజనకంగా లేదు. వాహనదారుల నుంచి ఫిర్యాదులు తీసుకుని కేసులు నమోదు చేసే ప్రయత్నం అరకొరగా సాగుతోంది. 10 వాహనాలు పోతే 4నుంచి అయిదుగురు నుంచే ఫిర్యాదులు తీసుకుంటున్నారు. దీనిపై ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ.. సాధ్యమైనంత వేగంగా వాహనాలను పట్టుకుంటున్నామని ఎఫ్ఆర్‌లు నమోదయ్యేలా చూస్తానని తెలిపారు.

గడువులోపు లక్ష్యాలు పూర్తి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో కేంద్ర పథకాల అమలు తీరుపై అధికారులతో శుక్రవారం సమీక్షించి మాట్లాడారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పంట బీమా యోజన, ఉపాధిహామీ తదితర పథకాల లక్ష్యాలను త్వరితం పూర్తి చేయాలన్నారు. అంగన్‌వాడీ భవనాలు, మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులను నిర్ణీత గడువులోపు నిర్మించాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు ఎక్కువ పనులు కల్పించి పూర్తిస్థాయిలో వేతనాలు ఇవ్వాలన్నారు.

'శబరిమల' యాత్రకు ప్రత్యేక రైలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: భారత రైల్వేశాఖ అనుబంధ సంస్థ ఐఆర్‌సీటీసీ ద్వారా శబరిమల యాత్రకు ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ ప్రాంతీయ మేనేజరు ఎం.రాజా తెలిపారు. నవంబరు 11న ప్రత్యేక రైలు సికింద్రాబాద్‌లో బయల్దేరి పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు మీదుగా శబరిమలకు వెళ్తుందన్నారు. ప్రత్యేక రైలులో ప్రయాణానికి ఆన్‌లైన్‌లో టికెట్లు నమోదు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 92814 95848, 89773 14121, 82879 32312 నంబర్లను సంప్రదించవచ్చని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆనందరూపా.. ఆపద్బాంధవా!

✦ వైభవంగా శ్రీవారి రథోత్సవం
✦ తిరువీధుల్లో విహరించిన శ్రీనివాసుడు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి రథోత్సవం శుక్రవారం రాత్రి వైభవంగా సాగింది. రాత్రి చల్లని వాతావరణంలో విద్యుద్దీప కాంతులు ప్రకాశిస్తుండగా భక్తుల గోవింద నామస్మరణలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ క్షేత్ర తిరువీధుల్లో స్వామివారి రథయాత్ర ఆద్యంతం కనుల పండువగా సాగింది. తొలుత రథాన్ని పలు రకాల పచ్చిపూలు, రంగు రంగుల విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు.



రథోత్సవంలో పాల్గొన్న ఆలయ ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు, ఈవో మూర్తి తదితరులు



రథాన్ని లాగుతున్న భక్తులు (అంతర్ చిత్రంలో) స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు



రాజమన్నార్ అలంకారంలో దర్శనం

కల్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామివారు రోజుకో విశేష అలంకారంలో కనువిందు చేస్తున్నారు. శుక్రవారం రాజమన్నార్ అలంకారంలో దర్శనమిచ్చారు.

కల్యాణమహోత్సవాల్లో ఈనాడు

✹ ఉదయం 10.30 గంటలకు చక్రస్నానం, రాత్రి 7 గంటలకు స్వామివారి ధ్వజఅవరోహణ.
✹ రాత్రి 9 గంటలకు అశ్వవాహనంపై శ్రీవారి గ్రామోత్సవం.

కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యార్థి దశ కీలకమైందని.. కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అన్నారు.



మాట్లాడుతున్న సూర్యచంద్రరావు

స్థానిక సురేశ్ చంద్ర బహుగుణ పోలీసు పాఠశాల ఆవరణలోని సమావేశ మందిరంలో శుక్రవారం విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. చదువులో పోటీతత్వం అలవర్చుకొని మంచి మార్కులు సాధించాలన్నారు. వంద మార్కులొస్తేనే సంపూర్ణ విద్య అభ్యసించినట్లు కాదని, 40 శాతం మార్కులొచ్చిన విద్యార్థులకు అద్భుత పరిజ్ఞానం ఉంటుందన్నారు. 20 ఏళ్లు ఇష్టపడి చదివితే మిగతా జీవితమంతా సంతోషంగా ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఆరు కాస్తా.. ఇక్కడ రెండే..

జాతీయ రహదారిపై ఇక్కట్లు

16వ నంబరు జాతీయ రహదారిపై ఏలూరు ఆశ్రం కూడలి సమీపంలోని రైలు వంతెన పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఆరు లైన్ల విస్తరణ పనుల్లో భాగంగా ఇక్కడ మూడులైన్ల ఆర్వోబీ పనులు చేపట్టాల్సి ఉంది. అప్రోచ్ రహదారులను కొంత వరకూ వేసి పనులు నిలిపేశారు. దీంతో ఆరులైన్ల రహదారి ఇక్కడకొచ్చేసరికి రెండులైన్లకే పరిమితమైంది. జాతీయ రహదారిపై అత్యంత వేగంగా వస్తున్న వాహనాలు మలుపు దగ్గర నియంత్రించలేక తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. ప్రస్తుతం



ఆర్వోబీ పనులు అసంపూర్తిగా ఉండటంతో రహదారి మళ్లింపు కోసం అడ్డంగా ఉంచిన బారికేడ్లు



పాత ఆర్వోబీ వంతెన నడకదారిలో శిథిలమైన సిమెంట్ పలకలు

రైలు వంతెన శిథిలావస్థకు చేరింది. ✦ దీనిపై విజయవాడ రీజియన్ ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్వోబీ పనులకు దిల్లీ నుంచి అనుమతులు రావాల్సిఉందన్నారు. గుత్తేదారుతో మాట్లాడి నిర్వహణ పనులు చేయిస్తామన్నారు. **-ఈనాడు, ఏలూరు**

చేపా.. చేపా.. ఎలా వెళ్లాలి ?

తరలింపునకు అష్టకష్టాలు

ఆటపాక (కైకలూరు) న్యూస్‌టుడే: ఇటీవల కొల్లేరుకు వచ్చిన వరద ఆక్వా రైతులకు తీరని నష్టం కలిగించింది. ఇప్పటికీ కొల్లేరు పరివాహక ప్రాంతాలను వరద కష్టాలు వీడకపోవడంతో ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చేపలు, రొయ్యల చెరువులను పట్టుబడులు చేయాలన్నా.. చేప, రొయ్య పిల్లలను చెరువుల వద్దకు తరలించాలన్నా.. పడవలే దిక్కుగా మారాయి. దీంతో వ్యయప్రయాసలు తప్పడం లేదు. ఆటపాక నుంచి కోమటిలంక చేరుకునే మార్గం ఇటీవల కొట్టుకుపోవడంతో చేపల లోడు వ్యాన్లు వెళ్లే మార్గం లేకుండా పోయింది. దీంతో కోమటిలంక గ్రామ సొసైటీ చెరువులో చేప పిల్లలు వేసేందుకు సాగుదారులు సోమవారం వినూత్నంగా ఆలోచన చేశారు. ఆటపాక పక్షుల కేంద్రం వద్ద నాగరాజు కెనాల్‌లో బోటు ఏర్పాటు చేసి బొలెరో వ్యానుల్లో చేప పిల్లలు తీసుకొచ్చి నేరుగా బోటులో దిగుమతి అయ్యేలా ఏర్పాట్లు చేశారు. చేపలు చనిపోకుండా ఉండేందుకు ప్రాణవాయువును అందిస్తూ కొల్లేరు సరస్సు గుండా చెరువు వద్దకు పడవలో చేరుకుని అందులో వదిలారు. ఏటా ఈ సమయంలో రాకపోకలకు ఈ మార్గం అనుకూలించేదని వరద దాటికి ఆటపాక పక్షుల కేంద్రం చెరువు గట్టు మార్గం పూర్తిగా ధ్వంసం కావడంతో ఈసారి తీవ్ర అసౌకర్యానికి గురవడంతోపాటు రవాణా ఖర్చులు అధికమయ్యాయని రైతులు వాపోయారు.



వాహనంలో నుంచి బోటులోకి చేప పిల్లలను దిగుమతి చేస్తూ..

నేర పరిశోధనలో కృత్రిమ మేధ కీలకం: ఎస్పీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నేర పరిశోధనలో కృత్రిమ మేధ(ఏఐ) కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రతాప్ శివకిశోర్

గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో భారత హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన 'కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పాత్ర-ఎదురయ్యే సవాళ్లు'పై శుక్రవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ప్యానల్ స్పీకర్‌గా ఎస్పీ వ్యవహరించి మాట్లాడారు. పోలీసుల నేర పరిశోధనల్లో ఏఐ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. కేసుల దర్యాప్తునకు లీగల్ డాక్యుమెంటేషన్ సిస్టమ్, ఫేషియల్ రికగ్నైజేషన్ టెక్నాలజీతో నేరస్థులను గుర్తించడంలో ఏలూరు జిల్లా పోలీసులు ఉపయోగిస్తున్న సాధనాలను సభాముఖంగా వివరించారు.

శవాగారంలో మాయగాడు

మృతదేహం మాయంతో ఉలిక్కిపడ్డ అధికారులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏలూరు సర్వజన ఆసుపత్రి శవాగారంలో మృతదేహం మాయమైన ఘటన చోటు చేసుకోవడంతో యంత్రాంగం ఉలిక్కిపడింది. ఇక్కడ ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు. ఈ నెల 8న రాత్రి ఓ మహిళా సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా పగలు విధులు నిర్వహించిన వ్యక్తి అర్ధరాత్రి దాటాక శవాగారంలోకి వెళ్లి ఓ అనాథ శవాన్ని అంబులెన్సులో ఎక్కించి పంపించేశాడు. కాసేపటికి అక్కడకు వచ్చిన మహిళా సిబ్బంది అతడిని నిలేశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో సదరు వ్యక్తి మృతదేహాన్ని వెనక్కు రప్పించి యథాస్థానంలో ఉంచాడు. మృతదేహం మాయం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని అక్కడ నుంచి తొలగించి ప్రభుత్వ వైద్య కళాశాల మార్చురీ వద్ద విధుల్లో పెట్టారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ దీనిపై విచారణ చేయాల్సిందిగా ఆసుపత్రి పర్యవేక్షకుడికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.



తేదీ :	అక్టోబరు 8
సమయం:	అర్ధరాత్రి ఒంటిగంట
ఏం జరిగింది:	మృతదేహం అపహరణ యత్నం
ఎక్కడ :	జిల్లా కేంద్రం ఏలూరు సర్వజన ఆసుపత్రి శవాగారం

మొదలైన విచారణ.. ఈ ఘటన వెలుగు చూడటంతో అందరి దృష్టి ఇప్పుడు మార్చురీ పై పడింది. గతంలో కూడా ఇలా మృతదేహాలను మాయం చేశారా, అనాథ శవాలను అమ్మేశారా అనే అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. గతంలో మార్చురీల వద్ద నుంచి అధికారికంగా అనాథ శవాలను కొన్ని వైద్య కళాశాలలు రూ.10 వేలకు కొనుగోలు చేస్తుండేవి. ప్రస్తుతం ఆ ధర రూ. లక్ష నుంచి లక్షన్నరకు చేరింది. దీంతో అనధికారికంగా మృతదేహాలను అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

గిరిజన గ్రామాలకు ప్రగతి కాంతులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యంలోని మారుమూల గ్రామాలకు ప్రగతి కాంతులు ప్రసరించనున్నాయి. ఆదివాసీ గిరిజనుల సమస్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చరమగీతం పలకనున్నాయి. ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు అంగీకరించింది. ✦ ఆర్టికల్ 275 కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.154 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో మన్యంలోని మారుమూల గ్రామాల రహదారులకు మోక్షం కలుగనుంది. బుట్టాయగూడెం మండలం చింతపల్లి- ఉర్రింక మార్గంలో రహదారి అధ్వానంగా ఉంది. ఆరు చోట్ల వాగులు ప్రవహించే ప్రదేశాల్లో కల్వర్టులు తీవ్ర కోతకు గురై రాకపోకలకు పలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే పంపిన ప్రతిపాదనలకు అనుమతులు రాగానే అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని కేఆర్‌పురం ఐటీడీఏ అధికారులు తెలిపారు.



మన్యంలో కొండరెడ్డి తెగ గిరిజనులు ఉన్న మండలాలు:
బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడు
గ్రామాలు: 86
కొండరెడ్డి గిరిజనులు: 10,827

ఏపీ నిట్, తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే

తాడేపల్లిగూడెం ఏపీ నిట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న టెక్రియా 2కే24 కార్యక్రమాలు సందడిగా సాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం నిర్వహించిన సాంకేతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ సృజనాత్మకతకు సాంకేతికతను జోడించి రూపొందించిన 18 రకాల గేమ్‌లు విశేషంగా అలరించాయి. వీటిలో కార్ రేసింగ్, కార్ సాకర్, ట్రెజర్ హంట్, లేజర్ ట్రాప్ వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను విడిచిపెట్టకుండా ఒడిసిపట్టుకోవాలన్నారు.

గోల్ కొట్టాల్సిందే



ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులు రూపొందించిన కార్ సాకర్ ఆట ఆకట్టుకుంది. సొంత పరిజ్ఞానంతో తయారు చేసిన రెండు కార్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇద్దరు వ్యక్తులు పోటీలో పాల్గొని కార్లతో బంతిని తోసుకుంటూ గోల్ వేయాలి.

సృజన విరిసె.. ఆలోచన మెరిసె

అలరించిన టెక్రియా 2కే24

ఆకట్టుకున్న ఇస్రో వాహనం

ఇస్రో సంస్థకు చెందిన సంచార వాహనం ఏపీ నిట్‌లో కొలువుదీరింది. ప్రత్యేకంగా తయారు చేసిన ఈ వాహనంలో అంతరిక్ష పరిజ్ఞానం, ఉపగ్రహాలు, చంద్రయాన్, మంగళయాన్ ప్రయోగాలు, నేవిగేషన్ సిస్టం వంటి ఎన్నో విషయాలు ఇందులో పొందుపరిచారు.



ఆసక్తికరంగా లేజర్ ట్రాప్ గేమ్

లేజర్ ట్రాప్ గేమ్ ఆసక్తికరంగా ఉంది. లేజర్ లైట్లను గదిలోని అన్ని దిక్కుల్లో ఏర్పాటు చేస్తారు. వీటి ద్వారా వచ్చే కాంతి కిరణాలు ఒంటికి తగలకుండా కృత్రిమంగా ఏర్పాటు చేసిన బాంబు వద్దకు వెళ్లి నియంత్రించాలి. అయిదు నిమిషాల వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తిచేసిన వారు విజేతలుగా నిలుస్తారు.





ర్యాగింగ్‌తో భవిష్యత్తు అంధకారం



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రావణ్‌కుమార్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ర్యాగింగ్ సామాజిక రుగ్మతగా మారిందని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల సమావేశ మందిరంలో పోలీసుశాఖ ఆధ్వర్యాన యాంటీ ర్యాగింగ్- సామాజిక మాధ్యమాలతో అనర్థాలపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. సీనియర్లు, జూనియర్లు అన్న తారతమ్యం లేకుండా విద్యార్థులంతా స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ఎక్కడా విద్వేషాలకు తావులేకుండా ఐకమత్యంగా విద్యాభ్యాసం చేయాలన్నారు. ర్యాగింగ్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. చక్కగా చదువుకుని తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత విషయాలు పంచుకోవద్దని ఆయన సూచించారు. మహిళా పోలీసుస్టేషన్ సీఐ సుబ్బారావు, ఎస్సై క్రాంతి ప్రియ, వైద్య కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ శశిధర్, ఉప ప్రధానాచార్యుడు సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మా పొట్ట కొట్టొద్దు

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనంపై యజమానుల నిరసన



నిరసన తెలుపుతున్న ట్రాక్టర్ల యజమానులు, ఇసుక రవాణాదారులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మైసన్నగూడెం జల్లేరు వాగులో ఇసుకను తరలిస్తున్న 8 ట్రాక్టర్లను శుక్రవారం రెవెన్యూ, పోలీసు అధికారులు అడ్డుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనతో ఆగ్రహించిన ట్రాక్టరు యజమానులు, ఇసుక రవాణాదారులు తల్లాడ-దేవరపల్లి జాతీయ రహదారిపై శ్రీనివాసపురం కూడలిలో బైఠాయించి నిరసన తెలిపారు. దుర్గారావు అనే యువకుడు ఒంటిపై పెట్రోలు పోసుకోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత ఏర్పడింది. మిగిలిన వారితో కలిసి దుర్గారావు కొద్దిసేపు నినాదాలు చేశారు. 'కాలువలు, వాగుల్లో ఇసుక స్వేచ్ఛగా తెచ్చుకోవచ్చు, అభ్యంతరం చెప్పొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారు. కానీ ఇక్కడ మాత్రం ఇసుకపై ఆధారపడి జీవించే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు' అని ట్రాక్టర్ల యజమానులు, ఇసుక రవాణా దారులు వాపోయారు. 'సుమారు 150 ట్రాక్టర్లు పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో ఉన్నాయి. వీటిపై 300 మందికిపైగా ఆధారపడి జీవిస్తున్నాం. మా పొట్టకొట్టొద్దు బతకనివ్వండి ' అంటూ వీరు విన్నవించారు. సీఐ కృష్ణబాబు, ఎస్సై జబీర్‌లు ఆందోళనకారులను అదుపు చేశారు. కాలువల నుంచి ఇసుక తవ్వుకోవడానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ఎటువంటి ఆదేశాలు తమకు రాలేదని నచ్చ జెప్పారు. దీంతో ఆందోళన విరమించారు. రూ.3వేలు చొప్పున అపరాధ రుసుం విధించి స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను విడిచిపెట్టినట్లు డీటీ ఉదయ్ తెలిపారు. ఇసుకను తహసీల్దారు కార్యాలయం వద్ద నిల్వ చేశామన్నారు.



స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

గన్‌పౌడర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు

పెదపాడు, న్యూస్‌టుడే: గన్‌పౌడర్‌కు నిప్పంటుకుని పేలడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన వీరమ్మకుంటలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇన్‌ఛార్జి ఎస్సై కట్టా శారద సతీశ్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన రెడ్డి అప్పారావు చేపల చెరువుకు కృష్ణా జిల్లా నందివాడ మండలం తమ్మిలేరుకు చెందిన కర్రి... పాలెం ... వీరమ్మకుంటకు చెందిన మేతల సురేశ్, సావుల్లకోటకు చెందిన మర్రి సత్తిబాబు చెరువు వద్ద పని చేస్తున్నారు. అక్కడి షెడ్డు వద్ద పాలిథిన్ కవర్‌లో గన్‌పౌడర్ కలుపుతుండగా.. మిగతా ఇద్దరు పాత టపాసులను బయటకు తీసి నిప్పంటించారు. ప్రమాదవశాత్తు నిప్పు గన్‌పౌడర్‌పై పడటంతో.. భారీ శబ్దంతో పేలింది. అక్కడున్న ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. పాలిథిన్ ... మెరుగైన సేవల నిమిత్తం విజయవాడలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. వీరమ్మకుంట ఇన్‌ఛార్జి వీఆర్వో నరసింహ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ ఘటనా స్థలిని పరిశీలించి వివరాలు సేకరించారు.

నేడు భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జి రాక

ఉంగుటూరు, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జి సిద్ధార్థనాథ్ సింగ్ శనివారం చేబ్రోలులో పర్యటిస్తారని శుక్రవారం ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై లబ్ధిదారులతో మాట్లాడతారన్నారు. ఉంగుటూరు, కైకలూరు ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, కామినేని శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సితారామాంజనేయ చౌదరి హాజరవుతున్నారు.

ఏలూరు పట్టణ అభివృద్ధి సంస్థ

ఆర్.ఓ.సి.నెం. 105/2023/PLNG/EUDA

హెచ్చరిక

ఏలూరు పట్టణ అభివృద్ధి సంస్థ ప్రజలకు తెలియచేయడము ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము/ ప్లాట్లు ఎటువంటి అనుమతులూ లేకుండా అనధికారముగా లేఅవుట్ వేసియున్నారు.

క్ర. సం.	అనధికార లే-అవుట్ పేరు	విస్తీర్ణము (ఎకరాలలో)	సర్వే నెంబర్	గ్రామము	మండలము
1	కొమరాడ గ్రామంలోని అనధికార లేఔట్	2.07	43/2	కొమరాడ	భీమవరం
2	ముత్యాలపల్లి గ్రామంలోని అనధికార లేఔట్	1.17	126/1, 2A1	ముత్యాలపల్లి	మొగల్తూరు
3	ముత్యాలపల్లి గ్రామంలోని అనధికార లేఔట్	0.48	118/10	ముత్యాలపల్లి	మొగల్తూరు
4	ముత్యాలపల్లి గ్రామంలోని అనధికార లేఔట్	0.54	101/7	ముత్యాలపల్లి	మొగల్తూరు
5	ముత్యాలపల్లి గ్రామంలోని అనధికార లేఔట్	0.25	83/1D	ముత్యాలపల్లి	మొగల్తూరు
6	ముత్యాలపల్లి గ్రామంలోని అనధికార లేఔట్	1.50	126/8	ముత్యాలపల్లి	మొగల్తూరు
7	ముత్యాలపల్లి గ్రామంలోని అనధికార లేఔట్	4.36	81/2	ముత్యాలపల్లి	మొగల్తూరు
8	ముత్యాలపల్లి గ్రామంలోని అనధికార లేఔట్	1.50	126/1	ముత్యాలపల్లి	మొగల్తూరు
9	గవరవరం గ్రామంలోని అనధికార లేఔట్	2.50	48/1	గవరవరం	కొయ్యలగూడెం
10	గవరవరం గ్రామంలోని అనధికార లేఔట్	2.60	48/1	గవరవరం	కొయ్యలగూడెం
11	గవరవరం గ్రామంలోని అనధికార లేఔట్	2.00	2/5A	గవరవరం	కొయ్యలగూడెం

కావున పైన తెలియపరచిన లే అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు. మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవు.

దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక:- అనధికారముగా లే అవుట్ వేసి మరియు అమ్మకములు చేయుచున్న స్థల యజమానులు లేదా డెవలపర్లపైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయి.

సం/- **వైస్ ఛైర్మన్,** ఏలూరు పట్టణ అభివృద్ధి సంస్థ

శ్లాబు పెచ్చులూడి పడి విద్యార్థినికి గాయం

చింతపాడు జడ్పీ పాఠశాలలో ఘటన

మండవల్లి, న్యూస్‌టుడే: చింతపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శ్లాబ్ పెచ్చులూడి ఏడో తరగతి విద్యార్థిని జయమంగళ జయశ్రీకి తీవ్ర గాయమైంది. మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనతో ఒక్కసారిగా పాఠశాలలోని విద్యార్థులంతా భయాందోళన వ్యక్తం చేశారు. తలకు తీవ్ర గాయమైనా.. ఉపాధ్యాయులు చిన్న గాయం అంటూ తూతూమంత్రంగా చికిత్స అందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించి చిన్నారికి వైద్యం అందించారు. పాఠశాల భవన సముదాయం మూడేళ్ల క్రితమే శిథిలావస్థకు చేరింది. శిథిల భవనాలను తొలగించాలని రెండేళ్ల క్రితమే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ప్రస్తుతం ఉన్న తరగతి భవనాలను కూల్చి వేస్తే విద్యార్థులను ఎక్కడికి తరలించాలో తెలియకపోవడంతో శిథిల భవనాల్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నూతన తరగతి గది భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనా అధికారులు, నాయకుల నిర్లక్ష్యంతో అవి సగమే నిర్మించి నిలిచిపోయాయి. విద్యార్థుల పాలిట శాపంగా మారాయి. దీనిపై ఇప్పటికే పలుమార్లు 'ఈనాడు' కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే.



పాఠశాలలో గాయపడ్డ జయశ్రీ



తలకు తగిలిన దెబ్బ

శాంతిధామంలో వాసవీ హోమం



పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీశాంతిధామం శుక్రవారం కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ(షిమోగా) పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. గోమాత పూజ, మరకత వాసవీ కన్యకా పరమేశ్వరికి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు, వాసవీ హోమం చేశారు. కర్ణాటక రాష్ట్ర భాజపా ఎమ్మెల్యే డి.ఎస్.అరుణ్, ప్రతినిధి బృందం పాల్గొన్నారు. పలువురు భక్తులు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ(షిమోగా)లో వాసవీ అమ్మవారి ప్రతిష్ఠాపన చేసి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2025 ఫిబ్రవరి నెలలో వంద సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించాలని అమ్మవారిని దర్శించి ఆశీస్సులు తీసుకున్నామని వివరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విజయ సంకేతం చూపుతున్న క్రీడాకారులు

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 12 మంది రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో అక్మల్, వి.లోకేశ్, టి.శివదుర్గ, ఎం.శ్రీవల్లి, అంజలీదేవి, అండర్-14 విభాగంలో బి.సత్య ప్రకాశ్, జి.ప్రకాశ్, జి.శాంతకుమారి, పి.లోహితాకుమారి, జి.మోక్షజ్ఞ, జి.కుసుమ, బి.చిత్ర రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. షటిల్‌లో బి.గ్లోరి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా, క్రీడాకారులను ప్రధానోపాధ్యాయుడు షేక్ నాగూర్‌మీరా సాహెబ్, పీడీ రాణి శుక్రవారం అభినందించారు.

ట్రిపుల్ ఐటీలో కార్యశాల



పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ నూజివీడు, టీహబ్ ఐబీటీ హైదరాబాద్ వారి సహకారంతో నూజివీడు క్యాంపస్‌లో 'ఇన్నోవేషన్ ఆఫ్ రోడ్ వెహికల్ డిజైన్, అనాలిసిస్'పై కార్యశాల శుక్రవారం నిర్వహించారు. ఇది 'ఆటానమస్ ఆఫ్ రోడ్ కార్గో వెహికల్ ప్రాజెక్టు'లో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద నిర్వహించారు. కార్యశాలకు కెనడా నుంచి ... ఇంజినీరింగ్ కాలేజీ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా.ఉదయ్‌కుమార్, కోప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్స్ రియాజ్ హుస్సేన్, భానుకిరణ్ కార్యశాల నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్జీయూకేటీ నూజివీడు ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆచార్య అమరేంద్రకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. క్యాంపస్‌లో ఇలాంటి కార్యక్రమాలు జరగడం అవసరమన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా మెకానికల్ డిపార్ట్‌మెంట్, మెకానికల్ ఇంజినీరింగ్, డా.పావని, కె.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనల బస్సు రాక



సైన్స్ ప్రాజెక్టుపై వివరిస్తున్న విద్యార్థిని

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన పెంపొందించేందుకు తిరుపతిలోని రీజినల్ సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో వైజ్ఞానిక నమూనాలున్న బస్సు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తోంది. శుక్రవారం ఏలూరు చేరుకోగా- స్థానిక సుబ్బమ్మదేవి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల వద్ద స్వాగతం పలికారు. ఈ బస్సులో మానవ శరీరానికి సంబంధించిన వివిధ రకాల జీన్స్‌తో కూడిన బయోలాజికల్ నమూనాలు నిక్షిప్తం చేశారు. నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తరలివచ్చి నమూనాలు తిలకించారు. జిల్లా సైన్స్ అధికారి సోమయాజులు, డీవైఈవో రవిప్రకాశ్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా: 29-37-141, 2వ ఫ్లోర్, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు చట్టం) యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్),** గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్)గా పిలువబడేది. యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. బ్రాంచ్ : మచిలీపట్నం.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని ఈ క్రింది తేదీన స్వాధీన పరచుకున్నారు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి	స్వాధీనత తేదీ
1.సత్యనారాయణ సుంకర, తండ్రి: సుంకర రాజేశ్వరరావు, హిందూ, వయస్సు 48 సంవత్సరాలు, డి.నెం: 76-6-67/1, సభాపతి రోడ్, సర్దార్ కాటన్ స్కూల్ దగ్గర, భవానీపురం, విజయవాడ, యన్.టి.ఆర్ జిల్లా-520012. 2. సుంకర రమా దేవి, భర్త: సుంకర సత్యనారాయణ, హిందూ, వయస్సు 44 సంవత్సరాలు, డి.నెం: 76-6-67/1, సభాపతి రోడ్, సర్దార్ కాటన్ స్కూల్ దగ్గర, భవానీపురం, విజయవాడ, యన్.టి.ఆర్ జిల్లా-520012. 3. బండారు శ్రీనివాసరావు, తండ్రి: ఆంజనేయులు, హిందూ, వయస్సు 40 సంవత్సరాలు, డి.నెం: 6/12, పెద్ద వీధి, గుడివాడ, కృష్ణాజిల్లా-521301.	ఋణ ఖాతా నెం. IBPATTF2112290008 యొక్క రిఫరెన్సు క్రింద రూ. 29,70,856/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) చెల్లించవలసి యున్నది. డిమాండ్ నోటీసు తేదీ: 29-03-2024.	16-10-2024

ఆస్థి వివరములు: ఆస్తి షెడ్యూల్ సత్యనారాయణ సుంకర గారికి చెందినది, ఐటెమ్ నెం.1: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.2 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.3, పడమర: ప్లాట్ నెం.12, ఉత్తరం: ప్లాట్ నెం.1. ఐటెమ్ నెం.2: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.5 లో గల 145 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఇతరుల ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.6. ఐటెమ్ నెం.3: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.6 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: ప్లాట్ నెం.5, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.7. ఐటెమ్ నెం.4: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.7 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: ప్లాట్ నెం.6, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.8. ఐటెమ్ నెం.5: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.13 లో గల 165 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.1, దక్షిణం: ప్లాట్ నెం.12, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. ఐటెమ్ నెం.6: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.31 లో గల 165 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.22, దక్షిణం: ప్లాట్ నెం.30, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. ఐటెమ్ నెం.7: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం. 260/1బి, ప్లాట్ నెం.32 లో గల 145 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: రోడ్డు, దక్షిణం: ఇతరుల ఆస్థి, పడమర: ప్లాట్ నెం.41, ఉత్తరం: ప్లాట్ నెం.33. ఐటెమ్ నెం.8: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.46 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.37, దక్షిణం: ప్లాట్ నెం.45, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.47. ఐటెమ్ నెం.9: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.60 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.51, దక్షిణం: ప్లాట్ నెం.59, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.61. ఐటెమ్ నెం.10: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.61 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.52, దక్షిణం: ప్లాట్ నెం.60, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.62. ఐటెమ్ నెం.11: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.70 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.69, పడమర: ప్లాట్ నెం.79, ఉత్తరం: ప్లాట్ నెం.71. ఐటెమ్ నెం.12: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.71 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.70, పడమర: ప్లాట్ నెం.80, ఉత్తరం: ప్లాట్ నెం.72. ఐటెమ్ నెం.13: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.72 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.71, పడమర: ప్లాట్ నెం.81, ఉత్తరం: ప్లాట్ నెం.73. ఐటెమ్ నెం.14: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.73 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.72, పడమర: ప్లాట్ నెం.82, ఉత్తరం: ప్లాట్ నెం.74. ఐటెమ్ నెం.15: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, బోరవంచ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆర్.యస్.నెం. 260/1, సబ్-డివిజన్ నెం.260/1బి, ప్లాట్ నెం.65 లో గల 130 చ.గ.ల ఖాళీ నివాస స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.56, దక్షిణం: ప్లాట్ నెం.64, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.66.

సాధారణ ప్రజానీకమంతటికి కూడా ఈ నోటీసు ద్వారా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి చట్టపరమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగా బదిలీ చేయరాదు లావాదేవి జరుపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: విజయవాడ
తేదీ: 16-10-2024

అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కొలువుల భర్తీకి మౌఖిక పరీక్షలు



అభ్యర్థినితో మాట్లాడుతున్న ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో 'మిషన్ వాత్సల్య' అమలుకు పలు కొలువుల భర్తీకి శుక్రవారం మౌఖిక పరీక్షలు నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ కార్యాలయం, శిశు, సంక్షేమ శాఖ, శిశు గృహ, బాల సదనం తదితర విభాగాల్లో ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అభ్యర్థులకు ముఖాముఖి చేపట్టారు. ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, ఐసీడీఎస్ పీడీ పద్మావతి, డీసీపీవో సూర్యచక్రవేణి, బాలల సంరక్షణ కమిటీ ఛైర్మన్ పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భోజన నాణ్యత లోపిస్తే చర్యలు



బాలికతో మాట్లాడుతున్న రత్నప్రసాద్

ఏలూరు టూటౌన్, అర్బన్- న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి మరింత పెరగాలని.. మధ్యాహ్న భోజనం నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ హెచ్చరించారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, ఆహార పదార్థాలను రుచి చూశారు. పాఠశాలలోని వసతులను పరిశీలించి, విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల పనితీరు, పరిసరాల పరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

పెదపాడులో అత్యధిక వర్షపాతం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం ఉదయం 8.30 నుంచి గురువారం ఉదయం 8.30 గంటల మధ్య 5.8 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. పెదపాడు మండలంలో అత్యధికంగా 37.2, భీమడోలు, పోలవరంలో అత్యల్పంగా 1.0 మి.మీ. వర్షం కురిసింది. ముదినేపల్లి 27.4, ఏలూరు గ్రామీణం 22.8, కైకలూరు 17.2, ఆగిరిపల్లి 13.2, ఏలూరు నగరం 13.0, దెందులూరు 9.2, మండవల్లి 8.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఇన్‌ఛార్జి సీపీవో బి.శ్రీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 254 చికెన్ స్కిన్‌లెస్ - 264.

రెసిడెన్షియల్ శిక్షణ రద్దుకు వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విజయవాడలో ఉపాధ్యాయులకు ఈ నెల 21 నుంచి 26 వరకు ఎఫ్ఎల్ఎన్ పేరిట నిర్వహించనున్న రెసిడెన్షియల్ శిక్షణను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర కోరారు. స్థానిక డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహంను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. దీర్ఘకాల వ్యాధులతో బాధ పడుతున్న, ఇంటి వద్ద వృద్ధాప్యంలోని తల్లిదండ్రులు చూసుకునే ఉపాధ్యాయులు రెసిడెన్షియల్ శిక్షణకు హాజరు కావడం కష్టతరమన్నారు. రిసోర్సు పర్సన్లకు శిక్షణనిచ్చి వారితో మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణనివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

బాలుడిపై పోక్సో కేసు

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలులో బాలికను ప్రేమ పేరిట తీసుకెళ్లిన బాలుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన బాలికను గుణ్ణంపల్లికి చెందిన బాలుడు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి, ఈ నెల 9న తీసుకెళ్లాడు. బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు తొలుత అదృశ్యం కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఓ కల్యాణ మండపం గదిలో ఉండటం చూసి అదుపులోకి తీసుకున్నారు. ఆపై పోక్సో కేసుగా మార్పు చేశారు.



ఏలూరు

• ఏలూరు • దెండులూరు • ఉంగుటూరు

బాలిక దత్తత



ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక శిశు గృహ సంరక్షణలోని అయిదు నెలల బాలిక మహిమను కలెక్టర్ కె.వెట్రిసెల్వి శుక్రవారం దత్తత ఇచ్చారు. హైదరాబాదుకు చెందిన జగ్ మిదర్ సింగ్, సోనాల్ కౌర్ దంపతులు దత్తత కోసం 2020లో దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి కలెక్టర్ చేతులమీదుగా బాలికను దత్తత ఇచ్చారు. ఐసీడీఎస్ పీడీ పద్మావతి, డీసీపీవో సూర్యచక్రవేణి తదితరులున్నారు.

అనుసంధాన రహదారి నిర్మాణానికి వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని జాతీయ రహదారుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎంపీ మహేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దిల్లీలో ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్ సంతోశ్ కుమార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. లింగంగూడెం, కుమారపురం, రాఘవాపురంలోని రైతులు ఆయిల్ పామ్ ఉత్పత్తుల తరలింపునకు వీలుగా అనుసంధాన రహదారి నిర్మించాలని ఆయన కోరారు.



ఎన్‌హెచ్ఏఐ ఛైర్మన్‌కు వినతి పత్రం ఇస్తున్న మహేశ్ కుమార్



భీమడోలు: సభలో పాల్గొన్న అధికారులు

రీ సర్వే సమస్యలు పరిష్కరిస్తాం

వెల్లమిల్లి(ఉంగుటూరు), న్యూస్‌టుడే: భూముల రీ సర్వేలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్ తెలిపారు. వెల్లమిల్లిలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొత్తం 105 ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. సర్పంచి కుమార్‌రాజు, సర్వేయర్ విశ్వనాథ్, వీఆర్వోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెదపాడు: కొక్కిరపాడు పంచాయతీ వేంపాడులో భూముల రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. టీడీ సునీత పాల్గొని మాట్లాడారు. సర్పంచి మరియదాసు రెడ్డియ్య అధ్యక్షత వహించారు.

భీమడోలు: పోలసానిపల్లిలో సర్పంచి షేక్ రహిమాబేగం హసీనా అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు రమాదేవి, ఎంపీపీ కె.రామయ్య తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

నిడమర్రు: ఆముదాలపల్లిలో రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. రైతులు తమ సమస్యలపై వినతులు అందజేశారు. తహసీల్దారు నాగరాజు, సర్పంచి ఓగిరాల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సినిమాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే

అంబిక డీలక్స్	కమిటీ కుర్రోళ్లు
అంబిక మినీ	రామనగర్ బన్నీ
సాయిబాలాజీ	మా నాన్న సూపర్ హీరో
బాలాజీ	శ్వాగ్
సత్యనారాయణ స్క్రీన్ 1	విశ్వం
సత్యనారాయణ స్క్రీన్ 2	వేట్టయన్
సత్యనారాయణ స్క్రీన్ 3	వేట్టయన్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	దేవర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	దక్షిణ
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	జిగ్రా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	వేట్టయన్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	వేట్టయన్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	విశ్వం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	విశ్వం

నగరం.. శునకాల స్వైరవిహారం!

విచ్చలవిడిగా సంచరిస్తున్న వైనం

రోజుకు సగటున 30 మందిపై దాడి



ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే

ఏలూరులో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. నగరంతో పాటు శివారు ప్రాంతాల్లోనూ గుంపులుగా తిరుగుతూ జనాలను బెంబేలెత్తిస్తున్నాయి. ఏ కాలనీకి వెళ్లినా వాటి బెడద తప్పడం లేదు. రోడ్లపై సంచరించడమే కాకుండా ఇళ్లలోకి చొరబడి స్థానికులపై దాడి చేస్తున్నాయి. ప్రధానంగా చిన్నారులు, మహిళలు లక్ష్యంగా చేసుకుంటున్నాయి. పడమరవీధి, దక్షిణపువీధి, వైఎస్సార్ కాలనీ, వంగాయగూడెం, గొల్లాయిగూడెం, ఆముదాలప్పలస్వామి కాలనీ, తంగెళ్లమూడి, రాజీవ్‌నగర్, కబడీగూడెం, కుమ్మరేవు, లంక పేట, లక్ష్మమ్మ చెరువుగట్టు తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద అధికంగా ఉంటోంది.

నగరంలో విభాగాలు	డివిజన్లు: 50, జనాభా: 2.80 లక్షలు
వీధి కుక్కలు: 15 వేలకుపైగా	రోజువారీ క్షతగాత్రులు: సుమారు 25-30 మంది
పెంపుడు కుక్కలు: 5 వేలు	

సర్వజన ఆసుపత్రికి పరుగులు..

నగరంలో ఎక్కడ కుక్కకాటుకు గురైనా, బాధితులు సర్వజన ఆసుపత్రికి పరుగులు తీస్తున్నారు. ఇక్కడ సగటున రోజుకు 20 మంది పైగా చికిత్స పొందుతున్నారు. ఇక ప్రైవేటు వైద్యశాలలకు రమారమి 10 మందికి పైగా వెళ్తున్నారు. కుక్కల బెడదను అరికట్టడానికి సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయాలి. ఈ విధానం పూర్తిస్థాయిలో ఎక్కడా అమలు కావడం లేదు. ఫలితంగా వీటి సంతతి ఏటా పెరుగుతోంది. సమస్య పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

ఏలూరు ఒకటో పట్టణం గొల్లాయిగూడెం, సుబ్రహ్మణ్యం కాలనీ వెళ్లే ప్రధాన రహదారిపై పదుల సంఖ్యలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. ఇటీవల సైకిల్‌పై పాఠశాలకు వెళ్తున్న అయిదో తరగతి విద్యార్థి రాకేశ్‌పై దాడి చేశాయి. బాలుడు కేకలు వేయడంతో.. స్థానికులు వాటిని చెదరగొట్టారు. చిన్నపాటి గాయాలతో విద్యార్థి బయటపడ్డారు.



ఏజెన్సీతో ఒప్పందం కుదిరింది

నగరంలో కుక్కల నియంత్రణకు కృషి చేస్తున్నాం. సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీతో ఒప్పందం కుదిరింది. త్వరలోనే శస్త్రచికిత్సలకు శ్రీకారం చుడతాం.

- జి.చంద్రయ్య, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు తూర్పువీధి: 80081 23847	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే

సమస్య: తంగెళ్లమూడి శివారు లక్ష్మీనగర్ మూడో రోడ్డులో వీధి దీపం వారం రోజులుగా వెలగడం లేదు. చీకట్లోనే రాకపోకలు సాగిస్తున్నాం. **- కె.మాణిక్యాలరావు, స్థానికుడు**

సమాధానం: సిబ్బందిని పంపి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. **- కె.శేషగిరి, విద్యుత్తు ఏఈ**

సమస్య: ఒకటో పట్టణం మార్కెట్ గుడి రోడ్డులోని మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. రాత్రిళ్లు దోమల బెడదతో కంటి మీద కునుకు వేయలేకపోతున్నాం. **- సిరాజ్‌ఖాన్, స్థానికుడు**

సమస్య: మినీ బైపాస్ కె.కె.రాజు గ్రీన్ సిటీ రెండో రోడ్డులోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్గంధం రావడంతోపాటు దోమల బెడద అధికంగా ఉంది. **- హరీశ్ కుమార్, స్థానికుడు**

సమాధానం: ఆయా ప్రాంతాల్లోని కాలువల్లో పూడిక తీయించి, దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తాం. **- భానుప్రతాప్, నగరపాలక అధికారి**

సమస్య: శనివారపుపేట నుంచి ఉన్నత పాఠశాల వెళ్లే రోడ్డులో మురుగు కాలువ నిర్మించలేదు. వాడుక నీరు వెళ్లేందుకు దారి లేక.. ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. **- శ్రీనివాసరెడ్డి, స్థానికుడు**

సమాధానం: మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **- వడ్డాది తాతబాబు, డీఈఈ ఇంజినీరు విభాగం**

మెరిసిన సృజన

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



విజేతలతో పాఠశాల ప్రతినిధులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీసేందుకు 'ఈనాడు' ఆధ్వర్యాన వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. తంగెళ్లమూడి యాదవనగర్ సూర్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి. 'అంతర్జాలం వినియోగంతో లాభనష్టాలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం'పై నిర్వహించిన పోటీల్లో 8, 9, 10 తరగతుల బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభా పాటవాలను కనబరిచారు. మొత్తం 59 మంది పోటీల్లో పాల్గొనగా- ఎ.శోభారాణి, వి.అరుణ, కె.శ్యామ్‌బాబు, ఎస్‌కే సుల్తానా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్.డానియేల్ పర్యవేక్షించారు. పీఎస్ఎల్ లాస్య, కె.నాగ చరణ్, ఎ.అభివర్షిత తొలి స్థానాల్లో నిలవగా- వారికి పాఠశాల సంచాలకుడు కె.చంద్రశేఖర్, కరస్పాండెంట్ కె.లక్ష్మి బహుమతులు అందజేశారు.

జనసేన బలోపేతానికి సమష్టి కృషి



శివశంకరరావును సన్మానిస్తున్న నాయకులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక పవరుపేటలోని జనసేన కార్యాలయంలో ఏపీ ఎంఎస్‌ఎంఈ డీసీ ఛైర్మన్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకరరావును శుక్రవారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. శివశంకరరావు మాట్లాడుతూ.. జనసేన బలోపేతానికి శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, నియోజకవర్గ బాధ్యుడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రాధాన్యం



శిలాఫలకం వద్ద ధర్మరాజు తదితరులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే ధర్మరాజు అన్నారు. అక్కుపల్లిగోకవరం, కైకరం, తల్లాపురం, నీలాద్రిపురం, నాచుగుంట, సీతారామపురంలో శుక్రవారం పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించారు. రూ.1.41 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ, మెటల్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సర్పంచులు సత్యవతి, గోపి, నరసింహారావు, రాజేంద్రకుమార్, సునీత, రాధ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వాసు, ఎంపీడీవో రాజ్‌మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అసభ్యంగా ప్రవర్తిస్తే మిన్నకుండొద్దు

పెదవేగి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని సీఐ కె.వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక ఎస్‌ఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలతో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల దృష్టికి తేవాలన్నారు. ఎస్సై కె.రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

పెదవేగి, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తాతా రమ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారుల్లేకుండా మండల సమావేశం నిర్వహించడం ఎందుకని పెదకడిమి సర్పంచి బలరామకృష్ణ చౌదరి ప్రశ్నించారు. గ్రామంలో విద్యుత్తు సమస్యలు అధికంగా ఉన్నాయని, సమాధానం ఇచ్చేందుకు ఆ శాఖ అధికారులు రాకపోవడం దారుణమన్నారు. తూతూ మంత్రంగా అధికారులు మాట్లాడి సమావేశం ముగించారు.

దోమల మందు పిచికారీ

స్పందనకు వందనం

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే: సత్రంపాడు ఆర్టీసీ ఎంప్లాయిస్ కాలనీ ప్రధాన రోడ్డులోని కాలువలో పూడిక తీయించి, దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు. కాలువలో మురుగు పేరుకుపోవడంపై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ఈ నెల 14న ప్రచురితమైన వార్తకు నగరపాలక సహాయాధికారి జి.చంద్రయ్య స్పందించి, సమస్య పరిష్కరించారు.

పూడిక తొలగింపు.. పడమరవీధి బాలల మ్యూజియం పాఠశాల రోడ్డులోని ప్రధాన కాలువలో ఎట్టకేలకు పూడిక తీశారు. కాలువలో వ్యర్థాలు నిండిపోవడంపై ఈ నెల 12 ప్రచురితమైన సమస్యకు నగరపాలక అదనపు అధికారి శివారెడ్డి స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయించారు.

వెలిగిన వీధి దీపాలు.. ఉంగుటూరు: చేబ్రోలులోని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విగ్రహం వద్దనున్న వీధి దీపం వెలిగింది. కొన్నాళ్లుగా దీపం వెలగకపోవడంపై 'మేమున్నాం... మీకు తోడుగా'లో శుక్రవారం వార్త ప్రచురితమైంది. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ స్పందించి సిబ్బందితో మరమ్మతు చేయించారు.

ఏలూరు తూర్పువీధి: తూర్పువీధి సాయిబాబా గుడి రోడ్డులోని వీధి దీపాన్ని మరమ్మతు చేశారు. వారం రోజులుగా దీపం వెలగకపోవడంపై ఈ నెల 16న ప్రచురితమైన వార్తకు విద్యుత్తు ఏఈ కె.శేషగిరి స్పందించి, సమస్య పరిష్కరించారు.

సమగ్ర సంక్షేమ చట్టం రూపొందించాలి



అమర్‌కుమార్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రవాణా రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం రూపొందించి, అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆరల్ లింగరాజు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో అఖిలభారత రవాణా రంగ కార్మికుల సమాఖ్య సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఫెడరేషన్ నూతన అధ్యక్షుడిగా సీహెచ్ అమర్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, రాజా, చాన్‌బాషా, రాజు, వీర రాఘవులు, నారాయణ పాల్గొన్నారు.

విద్యుత్తు ఛార్జీలు పెంచితే ఉద్యమం



కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ట్రూ అప్ సర్దుబాటు కింద విద్యుత్తు ఛార్జీలు పెంచితే ఉద్యమిస్తామని సీపీఎం నగర కార్యదర్శి పి.కిశోర్ హెచ్చరించారు. స్థానిక విద్యుత్తు భవన్ ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వం ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ఛార్జీలు పెంచుతూ ప్రతిపాదించడం దారుణమన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను నిలుపుదల చేయాలన్నారు. నాయకులు జగన్నాథరావు, రామాంజనేయులు, కనకారావు, శారద, విశ్వనాథం పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

నిడమర్రు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని ప్రధానోపాధ్యాయుడు టీవీ సత్యనారాయణ కోరారు. పెదనింద్రకొలను జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

అవి ఇవి అన్నీ

శాస్త్రోక్తంగా కుంకుమ పూజలు.. ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సత్రంపాడులోని అంబికాదేవి, సౌభాగ్యలక్ష్మీదేవి, తూర్పువీధిలోని రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయాల్లో శుక్రవారం సామూహిక రాహుకాల శ్రీచక్ర కుంకుమ పూజలు చేశారు. మహిళలు తరలివచ్చి కుంకుమార్చన నిర్వహించారు.

మండల స్థాయిలో శిక్షణ ఇవ్వాలి.. ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో 1, 2 తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు మండల స్థాయిలోనే ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ నిర్వహించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు రూజల్‌వెల్ట్ కోరారు. స్థానిక ఆర్‌పీ లైన్స్ పాఠశాలలో శుక్రవారం సంఘ సమావేశం నిర్వహించారు.

ఓటర్ల జాబితాపై సదస్సు.. భీమడోలు, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు చేసుకోవడానికి నవంబరు 6 వరకు గడువు ఉందని తహసీల్దారు రమాదేవి తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఓటర్ల జాబితా రూపకల్పనపై శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు.

వ్యాధులపై అప్రమత్తం.. భీమడోలు, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి పి.ఎస్.ఎస్.ప్రసాద్ అన్నారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నిర్మూలనపై భీమడోలులో అవగాహన ప్రదర్శన చేపట్టారు. పూళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కల్యాణి మహేశ్వరి, సీహెచ్‌వో ఇందిర, ఏఎంవో గోవిందరావు, ఎంపీహెచ్‌ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లంక గ్రామాల్లో పర్యటిస్తాం.. ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొల్లేరు లంక గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తామని వైకాపా వడ్డీల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ముంగర సంజీవ్‌కుమార్ అన్నారు. ఏలూరులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైకాపా బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. కొందరు పార్టీని వీడి వెళ్లినంత మాత్రాన వచ్చే నష్టమేమీ లేదని వ్యాఖ్యానించారు.

పీహెచ్‌సీకి ధ్రువపత్రం.. ఏలూరు గ్రామీణ, పెదపాడు, న్యూస్‌టుడే: పెదపాడు పీహెచ్‌సీకి జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్‌క్యూఎస్ ధ్రువపత్రం మంజూరు చేసింది. ఈ నెల 7, 8వ తేదీల్లో ఆరోగ్య మిషన్ బృందం పీహెచ్‌సీని పరిశీలించింది. వసతులు, మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ధ్రువీకరించి పత్రం జారీ చేసిందని వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

కాసారమాయే కృష్ణా!

వ్యర్థాలతో నిండిపోయిన కాలువ గట్లు

పవరుపేట(ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే)

ఏలూరు నడిబొడ్డున ప్రవహించే కృష్ణా కాలువ కాలుష్య కాసారమైంది. ఎక్కడెక్కడి నుంచో చెత్తాచెదారాలు తీసుకొచ్చి.. కాలువలో పడేస్తున్నారు. ఇతరత్రా వ్యర్థాలు సైతం చేరుతుండటంతో కలుషితమవుతోంది. కాలువకు ఇరువైపులా కొందరు గట్లు ఆక్రమించి చిరు వ్యాపారాలు సాగిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కొబ్బరి బొండాల విక్రయ దుకాణాలు, చిన్నపాటి హోటళ్లు నిర్వహిస్తూ... చెత్తాచెదారాలను కాలువలోకి నెట్టేస్తున్నారు.



కాలువ గట్లపై దట్టంగా పిచ్చిమొక్కలు

పర్యవేక్షణ కరవు...

కాలువపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. కొన్నేళ్ల కిందట సుమారు అయిదు కిలోమీటర్ల మేర గట్లకు ఇరువైపులా రాళ్లు వేసి పటిష్ఠం చేశారు. అప్పటి కలెక్టర్ సంజయ్ జాజు ప్రత్యేక చొరవ తీసుకుని బృహత్తర కార్యక్రమం చేపట్టారు. కాలువ గట్ల బలోపేతంతో పాటు పరీవాహక ప్రాంతమంతా ఇనుప కంచె వేయించారు. జన్మభూమి పేరిట ఉద్యాన వనాలను సుందరంగా తీర్చిదిద్దారు. ఆ తర్వాత వాటి నిర్వహణను అధికారులు విస్మరించారు. ఫలితంగా కాలువ ప్రాభవం కోల్పోయింది. ఇనుప కంచె దొంగల పాలైంది. రాళ్లు కనుమరుగయ్యాయి. కాలువ రోజురోజుకూ దుస్థితికి చేరుకుంటున్నా, నేటి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.



గాంధీ మైదానం సమీప వంతెనపై కూలిన రక్షణ గోడ

మాటలకే పరిమితం

కృష్ణా కాలువలో ఎవరైనా చెత్త పడేస్తే అపరాధ రుసుము విధిస్తామంటూ నగరపాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు పరీవాహక ప్రాంతాల్లో బోర్డులూ ఏర్పాటు చేశారు. ప్రారంభంలో కొందరికి జరిమానా విధించి చేతులు దులుపుకొన్నారు. తర్వాత పరిస్థితి షరా మామూలైంది. ఇకనైనా అధికారులు కళ్లు తెరచి కాలువ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాలని నగరవాసులు కోరుతున్నారు. 'కృష్ణా కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. కాలువ పొడవునా సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తాం' అని నగర కమిషనరు భానుప్రతాప్ తెలిపారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

ఏలూరు వన్‌టౌన్, గ్రామీణ- న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ప్రతిరోజు పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని సీడీపీవో ఎ.పద్మావతి సూచించారు. గంగానమ్మ ప్రాథమిక పాఠశాల, హనుమాన్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బేటీ బచావో- బేటీ పఢావో కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, మిషన్‌శక్తి తదితరాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి, మొక్కలు నాటారు. పర్యవేక్షకులు ఎం.మీనాక్షి, టి.జోషి, అంగన్‌వాడీ, ఆశాలు కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

బాలింత మృతిపై కేసు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పత్తేబాద బృందావన్ పార్కు సమీపంలో నివాసముంటున్న రేమల్లె క్రాంతికుమార్‌కు భీమడోలు బీసీ కాలనీకి చెందిన బాలిశెట్టి భవానీ(19)తో ఏడాదిన్నర క్రితం వివాహమైంది. మూణ్నెల్ల కిందట భవానీ ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ నెల 17న ఆమె అస్వస్థతకు గురికావడంతో భర్త సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స చేస్తుండగా- భవానీ మృతి చెందారు. తన కుమార్తె మృతిపై అనుమానం ఉన్నట్లు తల్లి నాగలక్ష్మి రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా- వారు శుక్రవారం కేసు నమోదు చేశారు.

పిచ్చికుక్క దాడిలో ఇద్దరికి గాయాలు.. పెదవేగి, న్యూస్‌టుడే: గార్లమడుగులో ఓ పిచ్చికుక్క శుక్రవారం స్వైరవిహారం చేసి ఇద్దరిని గాయపరిచింది. క్షతగాత్రులు యండ్రపాటి ఏసోబు, చొదిమెళ్ల రవిని స్థానికులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. రవికుడి కంటికి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు.

లిఫ్టులో నరకయాతన

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక వైద్య కళాశాలలోని మొదటి అంతస్తులోకి వెళ్లేందుకు ఓ మహిళా సిబ్బంది శుక్రవారం లిఫ్టు ఎక్కారు. మధ్యలో విద్యుత్తు నిలిచిపోవడంతో వారు లోపల చిక్కుకుపోయారు. లిఫ్టు ఆపరేటర్, ఎలక్ట్రీషియన్‌కు ఫోన్ చేసినా, వారు స్పందించలేదు. జనరేటర్ వేయకుండా కాలయాపన చేశారు. విషయం తెలుసుకున్న మిగతా సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు జోక్యం చేసుకుని జనరేటర్ వేయించడంతో లిఫ్టు యథావిధిగా పని చేసింది. నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని అధికారులు మందలించారు.

ఇద్దరు డీలర్లపై కేసులు

నిడమర్రు, న్యూస్‌టుడే: పత్తేపురం, పెదనింద్రకొలనులోని చౌక ధరల దుకాణ డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేశారు. ఆయా దుకాణాలను సీఎస్ డీటీ రెజీనా శుక్రవారం తనిఖీ చేశారు. పత్తేపురంలో 1,320 కిలోల రేషన్ బియ్యానికి 264 కిలోలు మాత్రమే ఉండగా- 1056 కిలోలకు దస్త్రాల్లేవు. పెదనింద్రకొలను దుకాణంలో 4400 కిలోలకు 3619 కిలోలకు దస్త్రాలు లేకపోవడంతో డీలర్లపై కేసులు నమోదు చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు.

శతాధిక వృద్ధుడి మృతి



సత్యనారాయణ (పాత చిత్రం)

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: నారాయణపురానికి చెందిన శతాధిక వృద్ధుడు జాలపర్తి సత్యనారాయణ(101) శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.

రామాలయంలో ఆభరణాల చోరీ



మందిరాన్ని పరిశీలిస్తున్న చంటి తదితరులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక రామకోటి ప్రాంగణంలోని రామాలయంలో చోరీ జరిగింది. గురువారం రాత్రి పూజారి గుడికి తాళం వేసుకొని ఇంటికెళ్లారు. అర్ధరాత్రి దాటాక దొంగలు తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడి.. సీతారాముల వెండి ఆభరణాలు, సీతమ్మ మంగళసూత్రం, ముక్కుపుడక దొంగిలించుకెళ్లారు. సుమారు కిలోన్నర వెండి, 12 గ్రాముల బంగారు నగలు, హుండీలోని రూ.5 వేల నగదు అపహరించుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఆలయానికొచ్చిన పూజారి చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే చంటి, ఒకటో పట్టణ సీఐ సత్యనారాయణ ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. ఆలయ కమిటీ సభ్యుడు రమేశ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అపరిష్కృత చలానాల వసూలు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారుల నుంచి అపరిష్కృత చలానాలు వసూలు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. డీఎస్పీ శ్రావణ్‌కుమార్ ఆదేశానుసారం శుక్రవారం వివిధ ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. 13 మంది వాహనదారుల వద్ద రూ.3,620 పాత బకాయిలు వసూలు చేశారు. ట్రాఫిక్ ఎస్సై రంగారావు, సార్జెంట్ వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం

•పోలవరం • చింతలపూడి

ప్రత్యేక నిధులతో రహదార్ల అభివృద్ధికి కృషి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని అంతర్గత వీధుల్లో రహదార్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులతో ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, తెదేపా సీనియర్ నాయకుడు నల్లూరి కృష్ణమోహన్ తెలిపారు. పల్లె పండుగలో భాగంగా తాడితోటలో రూ.6 లక్షల అంచనాతో నిర్మించనున్న సీసీ రహదారికి సర్పంచి తెల్లం వెంకాయమ్మ శుక్రవారం శంకుస్థాపన చేశారు. పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బండివారిగూడెం పంచాయతీలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రహదారులకు సర్పంచి నాళం టిరీష శుక్రవారం శంకుస్థాపన చేశారు. బొర్రంపాలెంలో సర్పంచి వెంకటేశ్వరమ్మ పలు సీసీ రహదారుల నిర్మాణాలకు శంకు స్థాపన చేశారు.

గిరిజనుల సాగు భూములకు హక్కులు కల్పించాలి

పోలవరం, న్యూస్‌టుడే: గత 30 సంవత్సరాలుగా గిరిజనుల సాగులో ఉన్న భూములకు హక్కులు కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ ఆర్ఎస్ రాజుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని వింజరంలో భూముల రీసర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజనసంఘం నాయకులు బొరగం భూచంద్రరావు మాట్లాడుతూ గిరిజనుల సాగులో ఉన్న ఎల్‌టీఆర్ భూములను వారి పేరుపైనే పట్టాలు ఇవ్వాలని అనేక సార్లు తహసీల్దార్‌లకు వినతి పత్రాలు అందజేశామన్నారు.

సర్దుబాటు రుసుములను తగ్గించాలి: సీపీఎం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై రుద్దిన సర్దుబాటు విద్యుత్తు రుసుముల భారాన్ని వెంటనే తగ్గించా లని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల కమిటీ సభ్యులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు ఆధ్వర్యంలో గవరవరం విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ధర్నా చేసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏఈ రామారావుకు అందజేశారు. శివకుమార్, మర్రి త్రిమూర్తులు, సుబ్రహ్మణ్యం, వెంకన్న, గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉప కేంద్రం వద్ద నిరసన.. **బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని కోరుతూ బుట్టాయగూడెం విద్యుత్తు ఉప కేంద్రం వద్ద సీపీఎం నాయకులు శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. విద్యుత్తు ఛార్జీల పెంపుదల వల్ల పేదలపై పెనుభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, నాయకులు నాగమణి, ముత్యాలమ్మ, ఫ్రాన్సిస్, నాగేశ్వరరావు, వెంకటేశ్ తదితరులు నాయకత్వం వహించారు.

జాతీయ రహదారి.. గుంతలతో బేజారు!

ప్రమాదాల బారిన వాహన చోదకులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

అచ్యుతాపురం నుంచి కొయ్యలగూడెం, బయ్యనగూడెం మీదుగా జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే జాతీయరహదారి 516డి పలు చోట్ల గుంతలు పడి వాహనచోదకులు బేజారెత్తుతున్నారు. మూడేళ్ల క్రితం నిర్మించిన ఈ రహదారి నిర్వహణ లోపంతో ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. రహదారి అంచుల వెంబడి స్థలం ఆక్రమణలకు గురవుతోంది. అంచుల్లో తుప్పలు పెరిగి వాహనాలు పక్కకు తప్పుకునే వీలు లేకుండా ఉంది. వాగుల అంచున రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన రెయిలింగ్ తుప్పల్లో కలిసిపోయి కనిపించడం లేదు. పలుచోట్ల రహదారి పక్కనే లారీలు నిలిపివేస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.



కొయ్యలగూడెం నుంచి జంగారెడ్డిగూడెం వెళ్లే మార్గంలో మార్కెట్‌యార్డు సమీపంలో ఏర్పడిన గుంతలు ఇవి. గురువారం రాత్రి బయ్యనగూడెం వెళుతున్న ఆటో అదుపు తప్పి పక్కనున్న తుప్పల్లోకి దూసుకుపోయింది.

గుత్తేదారుదే బాధ్యత

ఒప్పంద కాలపరిమితి పూర్తయ్యేవరకు జాతీయ రహదారి నిర్వహణ బాధ్యత గుత్తేదారుదేనని ర.భ.శాఖ(జాతీయ రహదారి విభాగం) డీఈఈ శ్రీనివాస్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చోట్ల వెంటనే మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.



కొయ్యలగూడెం వచ్చే మార్గంలో కోత మిల్లు సమీపంలో కుంగుతున్న రహదారి. తెలంగాణ నుంచి వచ్చే భారీ వాహనాల తాకిడికి రోడ్డు కుంగి పగులుతోంది. గుంతలు పడి చోదకుల వాహనాలు అదుపు తప్పుతున్నాయి.



బయ్యనగూడెం సినిమా థియేటర్ సమీపంలో కల్వర్టుపై కుంగిన రహదారి

ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదంలో ఈ గుంతలో వాహనం అదుపు తప్పడంతో యువకుడొకరు జారిపడి అక్కడికక్కడే మరణించాడు. గుంతను గమనించని వాహనచోదకులు అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్నారు.

ముత్యాలమ్మకు విశేష పూజలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణం పురపాలక సంఘ కార్యాలయం పక్కన ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : సీతంపేటలోని రాజరాజేశ్వరి త్రిశక్తి పీఠం ఆధ్వర్యంలో నవంబరు 18న నిర్వహించబోయే శ్రీనివాస, శివ కార్తికేయ దివ్య కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. పీఠం నిర్వాహకుడు యర్రమిలి సాయి నరసింహ మనోజ్‌శర్మ ఆధ్వర్యంలో ఈ కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. నూకాలమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ రాజాన పండు, పురపాలక ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, ఆర్యవైశ్య సంఘం నేత చిన్ని రామసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసలు



చింతలపూడి, న్యూస్‌టుడే: జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏలూరులో గురువారం నిర్వహించిన సాంస్కృతిక అంశాల ప్రదర్శనలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కళాశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయిలో జానపద నృత్యం, తెలుగు సాహిత్యం విభాగాల్లో ద్వితీయ స్థానాలు సాధించారని ఆయన ప్రశంసించారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

పోలవరం, న్యూస్‌టుడే: వచ్చే నెల ఐదో తేదీన విజయవాడలో జరిగే పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవాలను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు బి.వినోద్ అన్నారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పలువురు నాయకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు.

పౌరసరఫరాల ఉప తహసీల్దారుగా వెంకటేశ్వరరావు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం మండల పౌరసరఫరాల ఉప తహసీల్దారుగా జి.వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గోపాలపురం ఎంఎల్ఎస్ గోదాము డీటీగా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీఎస్ డీటీ లక్ష్మీకుమారి కొయ్యలగూడెం బదిలీపై వెళ్లారు.

ప్రతిభకు పదును





జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం జంగారెడ్డిగూడెంలోని కిడ్స్ ఇంగ్లిషు మీడియం పాఠశాలలో 'ఇంటర్నెట్ వినియోగంతో లాభనష్టాలు- విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు ఇంటర్నెట్ సదుపాయంతో పొందుతున్న లాభాలు, పడుతున్న ఇబ్బందులను విశ్లేషించారు. సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉందన్నదానిపైనా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ పోటీల్లో ఎం.యశ్వంత్ సాయి, మానికల శర్వాణి, బసహిమ తేజస్విని వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రేవతి రాణి, ఉపాధ్యాయులు బహుతులు అందజేశారు.

అటవీ గ్రామాలకు రహదారులు నిర్మించండి : సీపీఐ

కుక్కునూరు, న్యూస్‌టుడే : గ్రామాలకు రహదారులు లేక అడవి బిడ్డలు అవస్థలు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం బరపటినగర్‌లో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ నాలుగు చక్రాల వాహనాలు వెళ్లలేని పల్లెలు విలీన మండలాల్లో ఉన్నాయన్నారు. ప్రాణాల మీదకు వస్తే ఆ రోగిని డోలీలో మోసుకువచ్చే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటాచారి, రమణరాజు, మడిపల్లి రమణయ్య, పల్లెలబిక్షం తదితరులు పాల్గొన్నారు.

తొలగిన విద్యుత్తు సమస్య

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పట్టణంలోని శిఖామణి చర్చి వీధిలో వేలాడుతున్న విద్యుత్తు తీగలను ఆ శాఖ ఏడీఈ సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం సరిచేసి సమస్యను పరిష్కరించారు. 'భయపెడుతున్న విద్యుత్తు తీగలు' శీర్షికన ఈ నెల 17న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఈఈ రాధాకృష్ణ స్పందించారు. ఈ మేరకు తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడకుండా శుక్రవారం కొత్త స్తంభం వేయడంతో సమస్య పరిష్కారమైంది.



ఈనాడు కథనానికి స్పందన

పట్టభద్రుల ఓట్ల నమోదులో వేగం అవసరం

కామవరపుకోట(జంగారెడ్డిగూడెం), న్యూస్‌టుడే : కామవరపుకోట మండలంలో పట్టభద్రుల ఓట్ల నమోదు వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ కోరారు. కూటమి నాయకులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడు ఓటు వేసేలా చూడాలన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, కూటమి నాయకులు ఏసు వరప్రసాద్, షేక్ వలి, బాలవర్ధిరాజు, వజీర్ ఖాన్, నాని, రవి, శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: దోమల బెడద నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని బయ్యనగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆరోగ్యవిస్తరణాధికారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్యసిబ్బందితో కలసి సరిపల్లిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు.

వృద్ధులకు నేడు ఆటల పోటీలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాలలో భాగంగా శనివారం జంగారెడ్డిగూడెంలో వృద్ధులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధి కుకునూరి రామచంద్రరావు శుక్రవారం తెలిపారు. 400 మీటర్ల పరుగు పందెం, ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్, చదరంగం పోటీలు జరుగుతాయన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని జాతీయ రహదారుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎంపీ మహేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దిల్లీలో ఎన్‌హెచ్ఏఐ ఛైర్మన్ సంతోశ్ కుమార్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో రైతులు ఆయిల్ పామ్ ఉత్పత్తులు తరలించేందుకు వీలుగా అనుసంధాన రహదారి నిర్మించాలని కోరారు.

లింగపాలెంలో మద్యం దుకాణం మూసివేత

లింగపాలెం, న్యూస్‌టుడే: లింగపాలెం మద్యం దుకాణంలో అమ్మకాలను ఎక్సైజ్ అధికారులు శుక్రవారం తాత్కాలికంగా నిలుపుదల చేశారు. దళితవాడలో దుకాణం వద్దు అంటూ స్థానిక మహిళలు ఈ నెల 17న ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ సీఐ పి.అశోక్ మద్యం దుకాణాన్ని పరిశీలించి, తాత్కాలికంగా మూయించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం తదుపరి చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

పట్టాలి నీరు.. దాటాలి మురుగు



జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పట్టణంలో డిగ్రీ కళాశాల మంచినీటి ట్యాంకు ప్రాంగణంలోని కుళాయిల పరిసరాలలో నీరు మడుగులా చేరి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. రోజూ వందలాది మంది డబ్బాలలో ఈ నీటిని పట్టుకుంటుంటారు. ఈ పరిసరాల్లోనే వాడిన నీరు చేరుతోంది. ఇది బురద, మడుగులా మారుతోంది. శుభ్రం చేయించడంతోపాటు నీరు పారేలా చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ కె.వి.రమణ తెలిపారు.

చతికిలబడిన స్వచ్ఛభారత్ సంకల్పం!

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో చేపట్టిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులు(మరుగుదొడ్డి, మూత్ర శాలలు) నిర్మాణం చతికిలబడింది. గ్రామసచివాలయ భవనాల సముదాయం సమీపంలో ప్రతిపాదించిన ఈ నిర్మాణాల పనులను స్థలం కొరత పేరుతో అప్పటి నాయకుల జోక్యంతో ఎక్కడికక్కడ ఇష్టారాజ్యంగా మొదలుపెట్టారు. ఆ తర్వాత నిధులు చాలడం లేదన్న సాకుతో మధ్యలోనే వదిలేశారు. ఒక్కో యూనిట్ నిర్మాణానికి రూ.3 లక్షల నిధుల చొప్పున మండలంలో 22 యూనిట్లు మంజూరయ్యాయి. వీటిలో రెండు చోట్ల అసలు పనులే ప్రారంభించలేదు. మరో 13 చోట్ల అరకొర పనులతో నిలిపేశారు. మొత్తంగా 7 చోట్ల పూర్తి చేశామనిపించారు. బోడిగూడెం సచివాలయానికి సంబంధించి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణంలో చేపట్టిన నిర్మాణం మధ్యలోనే నిలిపేశారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీకృష్ణ మాట్లాడుతూ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సుల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.



బోడిగూడెంలో నిలిచిన మరుగుదొడ్ల నిర్మాణం

అటు ఇటు తుప్పలు.. గుంతలతో తిప్పలు



జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పట్టణంలోని అశ్వారావుపేట రోడ్డు నుంచి ఉప్పలమెట్టకు వెళ్లే రహదారి ఇరువైపులా తుప్పలు గుబురుగా పెరిగి పిచ్చి మొక్కలతో ఇరుకుగా మారింది. పైగా మట్టి రోడ్డు కావడంతో పలు చోట్ల పడిన గుంతల్లో వర్షం నీరు నిండి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. మూడు నుంచి నాలుగు అడుగుల వెడల్పున గుంతలు పడటంతో నీరు నిండిన వీటిలో నుంచే వాహనాలు ప్రయాణిస్తున్నాయి. తుప్పలు తొలగించి, రహదారి బాగు చేయిస్తామని కమిషనర్ కేవీ రమణ తెలిపారు.

రీ సర్వే గ్రామసభలు మంచి అవకాశం: ఆర్డీవో

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: భూముల రీసర్వే ప్రక్రియ సందర్భంగా ఎదురైన అభ్యంతరాల పరిష్కారానికి గ్రామసభలు సదవకాశమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కె.అద్దయ్య పేర్కొన్నారు. మహదేవపురం గ్రామసభలో శుక్రవారం ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించిన ఆయన రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎల్‌పీయం సంఖ్యల విషయమై ఏడు అభ్యంతరాలు అందినట్లు తహసీల్దారు కె.చల్లన్నదొర తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి ఉప్పల పద్మావతి, ఎంపీటీసీ సభ్యుడు బాజీ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: రీసర్వే చేసిన గ్రామాల్లో సభలు నిర్వహించడంతో రైతుల సమస్యల సత్వర పరిష్కారానికి వీలు కలుగుతుందని తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర అన్నారు. చింతంపల్లి పంచాయతీ గొన్నేపల్లిలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. మొత్తం ఏడు దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు.

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని బొత్తప్పగూడెంలో శుక్రవారం జరిగిన రీసర్వే గ్రామ సభలో 11 ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దారు సందీప్ తెలిపారు.




మహదేవపురంలో ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తున్న అద్దయ్య

రామాలయం వద్ద జరిగిన సభలో భూముల సర్వేపై పలు అభ్యంతరాలు తెలిపారని చెప్పారు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం మండలంలో రీసర్వే పూర్తయిన పట్టెన్నపాలెంలో డీటీ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే ఇబ్బందులకు సంబంధించి 23 అర్జీలు అందినట్లు డీటీ చెప్పారు. విస్తీర్ణంలో వ్యత్యాసానికి సంబంధించి 11, పేరు మార్పు 10, మరో మూడు ఇతర ఇబ్బందులకు సంబంధించి వచ్చాయన్నారు. రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

తెదేపా పట్టణ అధ్యక్షుడు మృతి

చింతలపూడి, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన రహదారి ప్రమాదంలో గాయపడి ఏలూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చింతలపూడి పట్టణ తెదేపా అధ్యక్షుడు పక్కాల వెంకటేశ్వరరావు శుక్రవారం మృతిచెందారు. తలకు బలమైన గాయాలు కావడంతో ఆయన మృతి చెందినట్లు తెదేపా నాయకులు తెలిపారు. వెంకటేశ్వరరావు మరణం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని పలువురు తెదేపా, జనసేన, భాజపా, సీపీఐ, సీపీఎం నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.



వెంకటేశ్వరరావు (పాత చిత్రం)

చేపలు పట్టేందుకు చెరువులో దిగి వ్యక్తి...

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం పంచాయతీ పరిధిలోని హుక్కుంపేట చెరువులో ప్రమాదవశాత్తు మునిగి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఉదయం చేపలు పట్టడానికి బుట్టాయగూడెం మండలానికి చెందిన సురేశ్ అనే వ్యక్తి చెరువులో దిగాడు. ప్రమాదవశాత్తు మునిగి మరణించినట్లు స్థానికులు తెలిపారు.

పరస్పర కేసులు నమోదు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఇరువర్గాలపై జంగారెడ్డిగూడెం పోలీసులు శుక్రవారం పరస్పర కేసులు నమోదు చేశారు. ఏఎస్సై మంగయ్య కథనం మేరకు.. తాడువాయిలో ఈనెల 14న దసరా ఊరేగింపు నిర్వహిస్తుండగా.. అదే గ్రామానికి చెందిన దేచర్ల విమలకుమారి కుమారుడు బాలాజీ తన స్నేహితుడైన విజయ్‌ను పిలిచాడు. అటుగా వెళుతున్న అదే గ్రామానికి చెందిన పల్లపు సునీల్‌కుమార్ మమ్మల్ని ఎందుకు పిలిచావని బాలాజీతో గొడవకు దిగాడు. అనంతరం గొడవ పెద్దదై బాలాజీ ఇంటికి వెళ్లి.. సునీల్‌కుమార్ మరో ఆరుగురు కలిసి దౌర్జన్యానికి పాల్పడటంతో పాటు చంపుతామని బెదిరించారు. దీనిపై బాలాజీ తల్లి విమలకుమారి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

★ తాడువాయి గ్రామానికి చెందిన ధనలక్ష్మి తన భర్త సునీల్‌కుమార్‌తో కలిసి ద్విచక్రవాహనంపై వెళుతుండగా ముగ్గురు సైగలు చేశారు. దీంతో సునీల్ కుమార్ గొడవకు దిగాడు. అనంతరం దేచర్ల విమలకుమారి మరో నలుగురితో కలిసి ఈనెల 14న ధనలక్ష్మి ఇంటికి వెళ్లి దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీనిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి, చిగురుకోట, పెదపాలపర్రు ఉప కేంద్రాల పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ పూర్ణచంద్రరావు తెలిపారు. ముదినేపల్లి, అన్నవరం, గురజ, పెనుమల్లి, సంకర్షణపురం, పెయ్యేరు, దాకరం, పేరూరు, తెరగూడెం, వడాలి, చిగురుకోట, పెదకామనపూడి, చిన కామనపూడి, బొమ్మినంపాడు, పెదపాలపర్రు, చినపాలపర్రు, కోడూరు, రెడ్డిపూడి, రామాపురం, చౌటపల్లిలో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు ఈఈ శ్రీనివాస్ పేర్కొన్నారు.

పట్టభద్రులూ ఓటు నమోదు చేసుకోండి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: అర్హత కలిగిన వారు పట్టభద్రుల ఓటుకు నమోదు చేసుకోవాలని తహసీల్దారు పీవీఎస్ ప్రసాద్ అన్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. 2021 అక్టోబర్ నాటికి పట్టభద్రులైన వారు ఓటు నమోదుకు అర్హులన్నారు. నవంబర్ 6లోగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.

నూజివీడు పట్టణం: నూజివీడు పట్టణంలోని పలు విద్యా సంస్థల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త బోట్ల సత్యనారాయణ, ఉపాధ్యాయ సంఘ నేత డొక్కు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 2021 నవంబరు ఒకటో తేదీ నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అందరికీ దరఖాస్తులు అందించారు.

బియ్యం నిల్వల్లో వ్యత్యాసాలు లేవు: జేసీ



పరిశీలిస్తున్న ధాత్రిరెడ్డి, అధికారులు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు ఎంఎల్ఎస్ బియ్యం గోదాములను జేసీ పి.ధాత్రిరెడ్డి శుక్రవారం మరోసారి పరిశీలించారు. గోదాము నిల్వల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో నిల్వల దస్త్రాలను తనిఖీ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ వద్ద నిల్వలు, సరఫరా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విజయవాడ పౌరసరఫరాల గోదాము మేనేజరు డి.షర్మిల, ఏలూరు టెక్నికల్ సభ్యులతో బియ్యం నాణ్యతను సైతం పరిశీలించి పాత బియ్యమేనని నిర్ధారించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ.. నిల్వల్లో ఎటువంటి వ్యత్యాసాలు లేవని, రికార్డుల పరంగా అన్ని సక్రమంగానే ఉన్నట్లు తెలిపారు. డీలర్లు కచ్చితమైన తూకంతో బియ్యం బస్తాలు సరఫరా చేయాలని సూచించారు. అనంతరం కైకలూరు డంపింగ్ యార్డు కోసం స్థానిక ఏలూరు రోడ్డులో సేకరించిన స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇన్‌ఛార్జి తహసీల్దార్ ఆర్.ఇబ్రహీం, గోదాము ఇన్‌ఛార్జి బందా చంద్రశేఖర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కలిదిండి, న్యూస్‌టుడే: మురికి కూపాలుగా మారుతున్న గ్రామాలను శుభ్రం చేయడంతో పాటు.. చెత్త నుంచి సంపద సృష్టించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. తడి, పొడి చెత్త అంటూ ప్రత్యేక వాహనాలు.. పోడవులను ఏర్పాటు చేసినా ఫలితం శూన్యం. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం స్వచ్ఛ గ్రామాల సృష్టికి మోకాలడ్డుతోంది. కలిదిండి పంచాయతీలో ఓ అడుగు ముందుకేసి.. సంపద కేంద్రానికి వెళ్లాల్సిన చెత్తను సచివాలయం ఎదురుగా కుమ్మరిస్తున్నారు.

ఊళ్లో చెత్తంతా అక్కడే

నిరుపయోగంగా సంపద కేంద్రం

సచివాలయం కంపుకొడుతోంది!

మండల కేంద్రంలో ఇదీ పరిస్థితి



డంపింగ్ యార్డులా ప్రాంగణం

కలిదిండి నుంచి భోగేశ్వరం వెళ్లే మార్గంలో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి.. చెత్త సంపద కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొదట్లో దీనిపై కాస్త శ్రద్ధ పెట్టారు. ఆ తరవాత చెత్తను సంపద కేంద్రానికి తరలించడం ఆపేశారు. ఊళ్లోని చెత్తంతా సచివాలయం ఎదురుగా ఉన్న చెరువులో పోస్తున్నారు. ముత్యమ్మీద ఆ చెరువును చెత్తతోనే నింపేశారు. సచివాలయ ప్రాంగణాన్ని డంపింగ్ యార్డుగా మార్చేశారు. ఈ చెత్త కంపు గుప్పుమంటోంది. దుర్వాసనకు సచివాలయానికి వచ్చే సామాన్యులు ముక్కున వేలేసుకుంటున్నారు. చెత్త సంపద కేంద్రానికి వెళ్లే మార్గం అధ్వానంగా ఉంది, ట్రాక్టర్లతో చెత్త అక్కడికి తీసుకెళ్లడం కష్టమని అధికారులు చెబుతుండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం.. మేజర్ పంచాయతీ అని చెప్పుకోవడానికే తప్ప.. అభివృద్ధి జాడలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై ఎంపీడీవో తేజ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. కలిదిండిలోనూ దీనిని అమలు చేస్తామన్నారు.

గ్రామం: కలిదిండి | స్థాయి: మండల కేంద్రం, మేజర్ పంచాయతీ | వార్డులు: 14 | జనాభా: సుమారు 16 వేలు

ఉప గ్రామాలు: ఇందిరా కాలనీ, దేవునితోట, మిలటరీపేట, ఆదర్శనగర్, కోటకలిదిండి, పేటకలిదిండి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు : 99486 40551 | కైకలూరు: 73060 88555
ముసునూరు : 93983 81268 | కలిదిండి: 90594 84862

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే

సమస్య: నూజివీడు పట్టణంలో రైతుబజారు వద్ద రహదారి రద్దీగా ఉండటంతో అటు వైపు రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. **- పవన్‌కుమార్, నూజివీడు**

సమాధానం: ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను నియంత్రిస్తాం. **- సత్య శ్రీనివాస్, పట్టణ సీఐ**

కైకలూరు, న్యూస్‌టుడే

సమస్య: మండలంలోని రామవరం నుంచి పల్లెవాడ వెళ్లే ప్రధాన మార్గంలో పంచాయతీ వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. **- ప్రసాద్, రామవరం**

సమాధానం: వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. **- కొండలరావు, పంచాయతీ, కార్యదర్శి**



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రతిభకు పదును

'ఈనాడు' ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో నూజివీడులోని త్రివిధ పాఠశాలలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు-విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యవేక్షకులుగా జి.జక్రయా, జి.ఎన్.శైలజ, బి.స్పందన, ఎస్.జ్యోతి వ్యవహరించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కె.భవ్యశ్రీ(పదో తరగతి), ఎం.సాయి సంజన(పదో తరగతి), పి.సాయి ధనుష్(తొమ్మిదో తరగతి) నిలిచారు. అనంతరం ఉపాధ్యాయులు ఆర్.రాజారావు, జి.రంగనాయకి విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఎం.విమల, వి.సుష్మ, ఎస్.జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిత



ప్రతిభ చాటిన విద్యార్థులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యను, క్రీడలను సమన్వయం చేసుకుని విద్యాభ్యాసాన్ని పరిపూర్ణం చేయాలని జాతీయ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేశ్ అన్నారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన చెకుముకి సైన్సు సంబరాలు-2024లో ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా శుక్రవారం హీల్‌లో జరిగిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, పోటీతత్వం, పట్టుదల, నిర్ణయాలు తీసుకోగలిగిన సామర్థ్యం పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కోనేరు సత్యప్రసాద్, ప్రిన్సిపల్ బి.సాయిబాబు, అథ్లెటిక్స్ కోచ్ శ్రీనివాసరెడ్డి, ఎస్.రుష్మంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ ఒప్పంద అధ్యాపకుల సంఘం కార్యవర్గం ఎన్నిక

వేంపల్లె , న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నాలుగు ట్రిపుల్‌ఐటీల కాంట్రాక్టు అధ్యాపకుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఇడుపులపాయలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంటు ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న బొజ్జా అనిల్‌కుమార్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ కార్యవర్గ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. ఉపాధ్యక్షునిగా కోటేశ్వరరావు (ఒంగోలు), ప్రధాన కార్యదర్శిగా తేజాకిరణ్(శ్రీకాకుళం), సంయుక్త కార్యదర్శిగా నిర్మలాకుమారి(శ్రీకాకుళం), కార్యనిర్వాహక కార్యదర్శిగా శివకుమార్(నూజివీడు)లను ఎన్నుకున్నారు. అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

భూ సమస్యలకు సత్వర పరిష్కారం: ఆర్డీవో



సూరేపల్లి: అర్జీలు స్వీకరిస్తున్న వాణి

ముసునూరు, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: భూ సమస్యలకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీవో ఎం.వాణి తెలిపారు. శుక్రవారం ముసునూరు మండలం సూరేపల్లి, ఆగిరిపల్లి మండలం మల్లేశ్వరం, వడ్లమాను గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలను ఆమె పరిశీలించారు. స్థానికంగా నెలకొన్న భూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేస్తున్న గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చాట్రాయి: భూ వివాదాలను పరిష్కారం చేయాలనే లక్ష్యంతోనే రీ సర్వే గ్రామ సభలను ప్రభుత్వం నిర్వహిస్తోందని తహసీల్దారు దాసరి ప్రశాంతి అన్నారు. పర్వతాపురంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెదేపా నాయకులు బొర్రా నాగేశ్వరరావు, చీపు చెన్నారావు, మల్లేశ్వరరావు, ఉయ్యాల దిలీప్, కల్లేపల్లి ప్రభాకర్, సర్వేయర్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

ముదినేపల్లి: గురజ, పెనుమల్లి, సంకర్షణపురంలో రీసర్వే గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దారు జె.సుభానీ మాట్లాడుతూ.. రీ సర్వేలో లోపాల సవరణకు చక్కని అవకాశమన్నారు. ఆయా గ్రామస్థులు 13 మంది అర్జీలు ఇచ్చారు. రీ సర్వే డీటీ ఉదయగిరి ప్రసాద్, ఆయా గ్రామాల వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు పట్టణం: నూజివీడు మండలం రావిచర్లలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ రవికిరణ్ సింగ్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశంతో త్వరలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

కలిదిండి, న్యూస్‌టుడే: రీ సర్వే సమస్యల పరిష్కారానికి గ్రామ సభల ద్వారా మంచి అవకాశం కల్పించినట్లు తహసీల్దారు రామకృష్ణ అన్నారు. కొండూరులో శుక్రవారం రీసర్వే గ్రామ సభ నిర్వహించారు. పలు సమస్యలపై 39 మంది అర్జీలు అందించారు. ఆర్ఐ శ్యామల, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కుండపోత వర్షం



ఇంట్లోకి చేరిన నీరు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం అంతటా కుండపోతగా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతలన్నీ జలమయమయ్యాయి. గురువారం రాత్రి నుంచి భారీ ఎత్తున శుక్రవారం ఏకధాటిగా వర్షం కురవడంతో పెద్దఎత్తున వర్షపాతం నమోదైంది. చెరువులు, కాలువలు, పల్లపు ప్రాంతలన్నీ నీటితో మునిగిపోయాయి. డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో మురుగునీరు రోడ్లపైకి ఎక్కింది. కైకలూరు-ఏలూరు రోడ్డుపై పలుచోట్ల పెద్దఎత్తున నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం

నూజివీడు పట్టణం న్యూస్‌టుడే: పాల సేకరణ కేంద్రంలో నాణ్యమైన పాలకు అధిక ధరలు పొందవచ్చని హెరిటేజ్ సీఈవో కేశవన్ అన్నారు. నూజివీడు మండలం పల్లెర్లమూడిలో గురువారం రాత్రి పాడి రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరికీ అందుబాటులో హెరిటేజ్ డెయిరీ ఉంటుందన్నారు. పాడి రైతులు నాణ్యమైన పాలను డెయిరీకి అందించడంతో అధిక ధర, లాభాలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో హెరిటేజ్ విజయవాడ రీజినల్ మేనేజర్ పి.నాగ అప్పారావు, మేనేజర్లు జి.గణేష్‌బాబు, రామకృష్ణ, జి.వెంకటేశ్ పాల్గొన్నారు.

'పల్లె పండగతో అభివృద్ధి వెలుగులు'




పెరికెగూడెంలో శంకుస్థాపన చేస్తున్న తెదేపా నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పల్లె పండగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు కనిపిస్తున్నాయని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దావు నాగరాజు అన్నారు. మండలంలోని అల్లూరు, ఊటుకూరులో రహదారుల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. సర్పంచులు సుధాబత్తుల వరలక్ష్మి, శీలం రామకృష్ణ, జనసేన మండలాధ్యక్షుడు వీరంకి వెంకయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు పోసిన పాండురంగారావు, సుధాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండవల్లి: ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండగ కార్యక్రమంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని కూటమి నాయకుడు చాపరాల దుర్గాప్రసాద్ అన్నారు. మండవల్లి మండలం పెరికెగూడెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. సర్పంచి పద్మ, ఉప సర్పంచి నాగబాబు, నాయకులు ముళ్లపూడి సత్తిబాబు, ఎలికే రాంబాబు పాల్గొన్నారు.

ఎగబాకిన నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం



ముదినేపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభాలకు, నియంత్రికలకు పలు చోట్ల పిచ్చి మొక్కలు ఎగబాకి ప్రమాదకరంగా తయారయ్యాయి. వణుదుర్రు సచివాలయం, పాఠశాలకు ఎదురుగా ఉన్న నియంత్రికకు పిచ్చి మొక్కల తీగలు అల్లుకున్నాయి. విద్యుత్తు స్తంభాలను చుట్టుకుంటూ తీగలు విద్యుత్తు లైన్లను సైతం తాకాయి. అసలే వర్షాకాలం కావడంతో విద్యుత్తు అప వలయంతో ప్రమాదం సంభవిస్తుందేమోనని ప్రజలు భయపడుతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ పూర్ణచంద్రరావును సంప్రదించగా అల్లుకున్న తీగలను సిబ్బందిని పంపి తొలగించి సమస్యను పరిష్కరిస్తామని వివరించారు.

రెవెన్యూ కార్యాలయం ఖాళీ!



మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లడమే కాని తిరిగి కొత్త వారు ఇక్కడికి రాకపోవడంతో నెలలు తరబడి కొన్ని పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. తహసీల్దారు రెండు నెలలుగా లేకపోవడంతో ఇన్‌ఛార్జి తహసీల్దార్ విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు సీనియర్ సహాయకులు, మరో ఇద్దరు జూనియర్ సహాయకుల పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. వీటితోపాటు మండవల్లి, భైరవపట్నం, అయ్యవారి రుద్రవరం, ఉనికిలి గ్రామాలకు వీఆర్వోలు లేరు. నైట్ వాచ్‌మేన్, అంటెండర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దీంతో రిజిస్ట్రేషన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్ తప్పుల సవరణ, కుల, ఆదాయ, మరణ ధ్రువపత్రాల కోసం ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలోని అన్ని పోస్టులను త్వరితగతిన నియమించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు భాస్కరరావు, అప్పారావు కోరారు.

భర్త కనిపించడం లేదంటూ ఫిర్యాదు

ముసునూరు, న్యూస్‌టుడే: తన భర్త కనిపించడంలేదంటూ భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.చిరంజీవి తెలిపారు. ఎస్సై కథనం మేరకు. . దెందులూరు మండలం దోసపాడుకు చెందిన పైడిమాల ప్రేమ్‌కుమార్‌తో ముసునూరు మండలం కాట్రేనిపాడుకు చెందిన మాధురికి కొంతకాలం కిందట వివాహం జరిగింది. ఈనెల 12న భార్యభర్తలు కలిసి మాధురి ఇంటికి వచ్చారు. ఈనేపథ్యంలో ఈనెల 14న ప్రేమ్‌కుమార్ దోసపాడులోని స్వగ్రామానికి వెళ్తున్నట్లు భార్యకు చెప్పి వెళ్లాడు. అప్పటి నుంచి కనిపించకపోవడంతో చుట్టూ పక్కల, బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం పోలీసులను ఆశ్రయించారు.

ఇరు వర్గాలపై కేసు

ముసునూరు, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘ బుక్‌కీపర్, సభ్యుల మధ్య తలెత్తిన వివాదంలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.చిరంజీవి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. కాట్రేనిపాడుకు చెందిన బుక్‌కీపర్ విషయంలో పెదగార్ల స్వరూపరాణి, అమర్తల శ్రీలక్ష్మి మధ్య ఈనెల 16న వివాదం నెలకొంది. అది కాస్త మాటామాటా పెరిగి వివాదానికి దారితీసింది. దీంతో ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకున్నారు. గాయపడిన వారిని నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	దేవర
సత్యనారాయణ మినీ	జనక అయితే గనక
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	....
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	విశ్వం
ద్వారక సినిమాస్ స్క్రీన్3	వేట్టయన్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	దేవర
కైకలూరు	
విజయలక్ష్మి జీ3 సినిమాస్	దేవర
మాగంటి సినిమాస్	వేట్టయన్
శ్రీవెంకటరమణ సినిమాస్	విశ్వం
ముదినేపల్లి: పూర్ణిమ	దేవర

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఆరుతెగలపాడు: విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

కలిదిండి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పోటీలకు ఆరుతెగలపాడు ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. బాలుర అండర్-17 విభాగంలో వి.నివాస్, బి.సంతోష్ (పదో తరగతి), బాలుర అండర్-14 విభాగంలో కె.సుహాన్ (తొమ్మిదో తరగతి) ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు చెప్పారు. పాఠశాలలో శుక్రవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయుడు శంకరరావు, పీడీ లూయిస్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16, 17 తేదీల్లో విజయవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ముసునూరు మండలం గుడిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు జీఎస్ఎల్ నిర్మాలదేవి శుక్రవారం తెలిపారు. అండర్-14 విభాగంలో ఝాన్సీ, శ్రావణి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైనా విద్యార్థులను పాఠశాల దాత రాయంకుల రామారావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలం ఈదర జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గొర్రుముచ్చు అభిలాష్ ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్-14 బాలుర విభాగం వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని ఎస్.శారద తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీ ప్రమీల, పాఠశాల కమిటీ ఛైర్మన్ కె.అంజయ్య, సర్పంచి దొండపాటి అనిత ఏసుపాదం ప్రతిభ చాటిన విద్యార్థిని అభినందించారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



ముసునూరు: ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

ముసునూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఇన్‌ఛార్జి హెచ్‌ఎం డి.రాంబాబు అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో అన్ని పాఠశాలల విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి ప్రతిభ పోటీలు కన్వీనర్ డి.రత్నమాల అధ్యక్షతన నిర్వహించారు. ముసునూరు జడ్పీ పాఠశాలకు చెందిన పి.చైతన్య, కె.నందిని, కె.శ్రీవిత జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఫ్రాన్సిస్, శివనాగమణి, సుధారాణి పాల్గొన్నారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: చెకుముకి మండల స్థాయి పోటీలు శుక్రవారం ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఈదర జడ్పీ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, సూరవరం జడ్పీ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, ప్రైవేటు పాఠశాలల విభాగంలో హీల్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, ఎస్.వి.పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని పి.పుష్పలత తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



చిగురుకోటలో విద్యార్థుల ప్రదర్శన

ముదినేపల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలుగు మహిళా ఏలూరు పార్లమెంట్ కార్యదర్శి కందేపి పద్మ అన్నారు. మిషన్ శక్తి ఆధ్వర్యంలో బేటీ బచావో.. బేటీ పఢావోలో భాగంగా చిగురుకోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

చాట్రాయి: బాల్య వివాహాలు సమాజానికి క్లిష్టమైన సమస్యగా మారాయని, వాటిని నిరోధించాలని తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ముసునూరు, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యదర్శి పల్లిపాము రాజకుమారి అన్నారు. శుక్రవారం చింతలవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు కరివేపాకు, మునగాకుతో కలిగే ప్రయోజనాలను వివరించారు.

ఆగిరిపల్లి: ప్రతి ఒక్కరూ ఆహార వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ పోషకాహారం తీసుకోవాలని సీడీపీవో నూరాణి అన్నారు. బొద్దనపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో 'మునగాకు పండగ' నిర్వహించారు.

మండవల్లి: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో భైరవపట్నంలో మిషన్ శక్తి పథకంపై అవగాహన కల్పించారు.

నూజివీడు పట్టణం: అజరయ్యపేటలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద మునగాకు విశిష్టతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో ఎస్.వై.నూరాణి పాల్గొని మాట్లాడారు.

విత్తన కంపెనీల మోసాలు అరికట్టాలని ఆందోళన



ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

నూజివీడు పట్టణం న్యూస్‌టుడే: మొక్కజొన్న సీడ్ కంపెనీల మోసాలు అరికట్టాలని, విత్తన రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ విత్తన రైతుల సంఘం ఆధ్వర్యంలో నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం, వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం ముందు శుక్రవారం రైతులు ఆందోళన చేశారు. మొక్కజొన్న విత్తన రైతులను ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. నూజివీడు రెవెన్యూ డివిజన్ పరిధిలో అత్యధికంగా మొక్కజొన్న విత్తన ఉత్పత్తి పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు. నష్టాలు వస్తున్న సందర్భాల్లో సీడ్ కంపెనీలు స్పందించకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను మోసగిస్తున్నాయన్నారు. జి.రాజు, ఘంటా పాపారావు, ఎం.లెనిన్, సుభాష్ చంద్రబోస్, బి.రాంబాబు, బి.గోవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారిగా ఆర్.ఫణీంద్రరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన కైకలూరు వచ్చారు. మండల పరిషత్తు కార్యాలయ అధికారులు, సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఎంపీపీ అడవి కృష్ణ ఎంపీడీవోను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



పసుపు రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

కైకలూరు, న్యూస్‌టుడే: గత 20 ఏళ్లుగా ప్రభుత్వ కళాశాలల్లో కాంట్రాక్టు విధానంలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జీఎం.దయాకర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒప్పంద ఉద్యోగులు శుక్రవారం పసుపు రిబ్బన్లు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళి కారణంగా నిలిచి పోయిన ప్రక్రియను గాడిన పెట్టి జీవో నంబరు 114 ప్రకారం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. సంఘం నాయకులు పి.రవికుమార్, జాన్‌శేఖర్, రామ అప్పారావు, రాజు, భానులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'117 జీవో రద్దుకు ఉద్యమిస్తాం'

చాట్రాయి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 117 జీవోను రద్దు చేసేలా ఉద్యమాలు చేస్తామని, ఉపాధ్యాయులపై పని ఒత్తిడి లేకుండా చేస్తామని డీపీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను తెలిపారు. చాట్రాయి మండలంలో శుక్రవారం ఆయన వివిధ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని చాట్రాయిలో మాట్లాడారు. ఉపాధ్యాయులపై అదనపు పని భారంతో విద్యార్థుల విద్యా బోధనపై ప్రభావం చూపుతుందన్నారు. సంఘం చాట్రాయి మండల అధ్యక్షునిగా ఏసుబాబు (తుమ్మగూడెం), ప్రధాన కార్యదర్శిగా తేరా రామారావు(సి.గుడిపాడు)ను ఎంపిక చేశారు. నాయకులు ఆర్.నాగేశ్వరరావు, ఆర్‌వీఎస్.శోభన్‌బాబు, పి.తిరుపతయ్య, రాఘవరావు పాల్గొన్నారు.